# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల


మంగళవారం 30 జనవరి 2024 16 పేజీలు


## ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి



16లో..

# సాగదీత ఇంకెన్నాళ్ళు




2 లో..

- నాలుగేళ్ళుగా నలిగిపోతున్న సాదాబైనామాలు
- దుమ్ముపట్టిపోతున్న దస్త్రాలు
- నయా సర్కారుపై ఆశలు పెంచుకున్న అన్నదాతలు

కరీంనగర్,ప్రభాతవార్త : ముచ్చటగా నాలుగేళ్ళు గడిచిపోతున్నా సాదాబైనామాల ధరఖాస్తులు రెవెన్యూ కార్యాలయంలోనే దుమ్ము పట్టి మునిగిపోతున్నాయి. కొండంత ఆశతో రైతుల నుండి గత పాలకవర్గం సాదాబైనామా ధరఖాస్తులను స్వీకరించింది. ఇదిలా ఉంటే జూన్ 2, 2014కు ముందు తెల్ల కాగితాల మీద క్రయవిక్రయాల జరిపిన చిన్న, సన్నకారు రైతుల భూములను క్రమబద్ధీకరించుకునేందుకు ప్రభుత్వం సాదా బైనామాల కింద మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు నుండి దరఖాస్తులు స్వీకరించింది. ఈ ప్రక్రియ 10 నవంబర్ 2020 వరకు కొనసాగింది. ముచ్చటగా నాలుగేళ్ళు గడిచిపోతున్నా రైతుల నుండి స్వీకరించిన సాదాబైనామాల దరఖాస్తులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోవడంతో నిత్యం అనేకమంది రైతులు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతూనే ఉన్నారు.

# టచ్ చేసే దమ్ముందా...



16లో..

- రేవంత్ రెడ్డిని ఏమన్నా ఊరుకోం
- నేత కార్మికులకు 365 రోజులు పని కల్పించేందుకు ప్రణాళికలు
- త్వరలో బతుకమ్మ చీరల ఆర్డర్‌కు ఉత్తర్వులు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :కాంగ్రెస్ నేతలను టచ్ చేసే దమ్ముందా...? మమ్మల్ని టచ్ చేస్తే వెయ్యి వోల్ట్స్‌తో మాడి మసయిపోతావని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బిఆర్ఎస్ వర్కింగ్

## జంతు సంరక్షణ కోసం జిల్లాలో బృందాన్ని ఏర్పాటు చేయాలి




2లో..

- జంతువు సంక్షేమ పోస్టర్, కరపత్రాలు ఆవిష్కరణ
- జంతు హింసకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు
- చెక్ పోస్టుల వద్ద జంతు రవాణాను పరిశీలించాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, ప్రభాతవార్త: జంతువులను సంరక్షిస్తూ వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో బృందాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనీటాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ ఐఐటీ అకాడమికి చెందినటువంటి విద్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి



9లో..

## సాగదీత ఇంకెన్నాళ్ళు ..

మొదటి పేజీ తరువాయి

ఇటీవల నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై సాదా బైనామాల ధరఖాస్తులకు మోక్షం లభిస్తుందని కొండంత ఆశతో పలువురు అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. కాగా తెలంగాణ ప్రభుత్వం 2016లో సాదాబైనామాలకు శ్రీకారం చుట్టింది. దీనితో అనేకమంది లబ్ధిదారులకు ఉపశమనం కలిగించినప్పటికి రెండు దఫా 2020లో మరోమారు సాదాబైనామాలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదిలా ఉంటే అక్టోబర్ 23,2020లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధరణి పోర్టల్‌కు శ్రీకారం చుట్టింది. ఈ ప్రక్రియలో సాదాబైనామాల ధరఖాస్తులను ఎలా పరిష్కరించుకోవాలో స్పష్టతనివ్వకపోవడంతో అటు ప్రభుత్వ యంత్రాంగం, ఇటు వ్యవసాయ రైతాంగం తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. సాదాబైనామాల ధరఖాస్తులు మీ సేవా కేంద్రాల ద్వారా చేసుకున్నప్పటికి సదరు భూములు దర్జాగా ధరణి పోర్టల్ ద్వారా ఇతరులకు అమ్ముకుంటున్న అడ్డుకట్ట వేసే అవకాశాలు లేకుండా పోయాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద రైతులను అక్కున చేర్చుకోవడానికి రైతుల నుండి సాదాబైనామాల రూపంలో సేకరించిన ధరఖాస్తులు తహసిల్దార్ కార్యాలయాలలోనే కాగితం కట్టలుగానే నేటికి మూలుగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామాల వారీగా వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించేందుకు స్పష్టమైన మార్గదర్శకాలను ఏ మేరకు జారీ చేయిస్తారో వేచి చూడాల్సిందే.

## జంతు సంరక్షణ కోసం జిల్లాలో బృందాన్ని ఏర్పాటు చేయాలి

కరీంనగర్, ప్రభాతవార్త:

జంతువులను సంరక్షిస్తూ వాటి మనుగడకు ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో బృందాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జంతు సంక్షేమ పక్షోత్సవాలాలో భాగంగా జిల్లా పశు వైద్య శాఖ, ఎస్పిసిఏ, జిల్లా జంతు హింస నివారణ సంఘం అధికారులలతో నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జంతువులు వాటీ జీవన గమనాన్ని స్వేచ్ఛయుతంగా నిర్వహించుకోవడానికి అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి జిల్లాలోని పోలీస్, అటవీ, వెటర్నరి, మార్కెటింగ్, వ్యవసాయ మొదలగు శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. జంతు నిర్వాహకులు పశు వైద్య డాక్టర్లను సంప్రదించకుండా, డాక్టర్ల పర్యవేక్షణ లేకుండా జంతువులకు నిర్వాహకులు మందులను ఇవ్వకుండా చూడాలని, ఆ విధంగా ఎక్కడైన గుర్తించినట్లయితే అమ్మిన వారిపై, జంతువులకు ఆ మందులను ఇచ్చే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా జంతువులు, పక్షుల ఎగుమతి, దిగుమతి చేయడం, అమ్మడం మొదలైనవి చేసే వారిపై దృష్టి సారించాలని, జంతు రవాణాలో కనీస నిబంధనలను పాటించకపోవడం ద్వారా జంతు హింసకు పాల్పడకుండా చట్టం, శిక్షలను గురించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి మూడు రోజులకు ఒక సారి జంతు కబేళాలను అధికారులు పరిశీలించాలని, చెక్ పోస్టులను ఏర్పాటు చేసి జంతురవాణాను పటిష్టంగా పర్యవేక్షించాలని, నిబంధనలను అతిక్రమించే వారిపై చట్టరిత్య చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జంతు సంక్షేమంతో పాటు, జంతువుల నగరాలలో విచ్చలవిడిగా తిరిగే వీధి కుక్కల నియంత్రణకు, వాటికి గర్భనిరోధక శాస్త్ర చికిత్సలు నిర్వహించాలని సూచించారు. పౌల్ట్రీ ఫారాల ద్వారా వ్యాధులు సంక్రమించకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలన్నారు. నగరంలోని ప్రైవేట్ వెటర్నరీ హాస్పిటల్స్ వారు ఎస్‌పిసిఏ(సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ అగెనెస్ట్ ఎనిమల్స్)తో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.నరేందర్ జంతువుల చట్టాలు, హక్కులు గురించి వివరించారు. అంతకుముందు జంతువుల సంక్షేమానికి సంబంధించిన పోస్టర్, కరపత్రాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ పవన్ కుమార్, జిల్లా పశు వైద, పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ బి.నరేందర్, డిఎంఓ పద్మావతి, డిపిఆర్ఓ అబ్దుల్ కలీం, పోలీస్, అటవీ, పంచాయతీ రాజ్, రవాణాశాఖ అధికారులు, జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు జయరాం మోహన్, పి.సరిత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, విజయందర్, పశు వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా మద్యం బాటిళ్లు సీజ్ చేసిన టాస్క్‌ఫోర్స్ అధికారులు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

హుజురాబాద్ డివిజన్ కమాలాపూర్ మండల శివారులోని ఆర్ఆర్ దాబాలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేసి భారీ మద్యం బాటిళ్లను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. పూరి_ వివరాల్లోకి వెళ్తే కమలాపూర్ గ్రామంలో సోమవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా, ఆర్ఆర్ దాబాలో కింగ్‌ఫిషర్ బీర్లు లైట్ బీర్లు 6, ఎవార్డ్స్ 5000 బీర్లు 21, రాయల్ చాలెంజర్స్ 41, బడ్వైజర్ బీర్లు 4, బడ్వైజర్ కింగ్స్ బీర్లు 4, రాయల్ గ్రీన్ 750 ఎంఎల్ 1, సిగ్నేచర్ ఫుల్ బాటిళ్లు 4, బ్లండర్స్ ప్రైడ్ ఫుల్ బాటిళ్లు 4, రాయల్ స్టాగ్ ఫుల్ బాటిళ్లు 1, ఐబి ఫుల్ బాటిళ్లు 2, బ్లడర్ స్ప్రైడ్ ఆఫ్ బాటిళ్లు 5, సింగ్‌నేచర్ ఆఫ్ బాటిళ్లు 1, బ్లడర్స్ ప్రైడ్ కొటర్ బాటిళ్లు7, యాల్ స్టాగ్ కొటర్ బాటిళ్లు 23, ఐబి కొటర్ బాటిళ్లు 27, ఆఫీసర్ చాయిస్ కొటర్ బాటిళ్లు 3, ఆఫీసర్ చాయస్ నైంటి ఎంఎల్ 12, రాయల్ స్టాగ్ ఆఫ్ బాటిళ్లు 3 తనిఖీలలో పట్టుబడినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. సుమారు వీటి విలువ 45800 రూపాయల వరకు ఉంటుందని వారు తెలిపారు. ఈ మద్యం బాటిళ్లను సీజ్ చేసి కమలాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించి, దాబా యజమానిపై కేసు నమోదు చేసినట్లు సిఐ సంజు తెలిపారు.



## పాము బారి నుండి వ్యక్తిని కాపాడిన భూషణ్



కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణ శివారులోని ఈతవనంలో ఈతచెట్లను కోచేందుకు సోమవారం శంకర్ అనే వ్యక్తి తన భార్యతో వచ్చాడు. ఈ క్రమంలో చెట్లను కొట్టే సమయంలో పెంజర పాము వెంకటేష్ కాలుకు ఉన్న చెప్పును లాగుతూ కాటు వేసే ప్రయత్నం చేసింది. అదే సమయంలో ఎ ట్ట ణ ం ల ో ని అల్లమయ్యగుట్ట ప్రాంతానికి చెందిన భూషణ్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి పామును గమనించి కర్ర సమయంతో పామును చంపడంతో శంకర్ తాము బారి నుండి రక్షించబడ్డాడు. సమయానికి సంఘటన స్థలానికి వచ్చి శంకర్ కాపాడిన భూషణ్‌ను గౌడ కుల సంఘ సభ్యులు, శంకర్ భార్య అభినందించారు.

## యూనివర్సల్ పాఠశాలలో పేరంట్స్ డే

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని జిడినగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని యూనివర్సల్ పాఠశాలలో సోమవారం పేరంట్స్ డే సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. ప్రతీ సంవత్సరం పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించడం యూనివర్సల్ పాఠశాల యాజమాన్యం ఆనవాయితీగా పాటిస్తుంది. పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఇద్దరిని పాఠశాలకు ఆహ్వానించి, వారిని వారి పిల్లలచేత పాదాభివందనం చేయించి, శాలువాలు, పూలమాలలతో సత్కరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిదని, నిరంతరం వారిని గౌరవించాల్సిన బాధ్యత మరిచిపోకూడదని ఇస్మాయిల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది హాజరయ్యారు.




## ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

సత్వర పరిష్కార మార్గం చూపాలి
జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాష
ప్రజావాణికి ఫిర్యాదులు 46



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబందిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 46 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,కోరుట్ల,మెట్‌పల్లి,ఆర్డీవోలు,రాజేశ్వర్,మధు,కలెక్టరేట్ ఎఓ హన్మంతరావు,వివిధ జిల్లా అదికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తాం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, ప్రభాతవార్త

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామిని నెరవేరుస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని విలయాలబాద్ గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో నా గెలుపుకోసం కృషి చేసిన విలయతబాద్ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన ప్రతి హామీలను తప్పకుండా అమలు చేస్తానని, ఈ ప్రాంతాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలకు ప్రపోజల్ పంపానన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, బీమారం మ ండలాధ్యక్షులు ఏనుగు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బత్తుల పోచమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల లింబాద్రి, నర్సయ్య, అధికార ప్రతినిధి నాగరాజు, గంగారెడ్డి, నర్సారెడ్డి, వినోద్, రాజన్న, స్వామిగౌడ్, నర్సయ్య, శంకర్, సయ్యద్, జలేందర్, నారాయణ, కృష్ణ, నాగరాజు, పోచయ్య, రాజేష్, లక్ష్మీమనర్సయ్య, యూసుఫ్, గంగాధర్, లక్ష్మణ్, నరేష్, అనుదీప్, ఫిరోజ్, లచ్చునాయక్, శంకర్, సంజీవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# హౌసింగ్ బోర్డు ఇండ్ల అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

**- కొట్ల రూపాయల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నది.. మాజీ వార్డు సభ్యుడు**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో భూ కబ్జాలకు పాల్పడుతున్న, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మాజీ వార్డు సభ్యులు తూడి రవిచందర్ రెడ్డి ప్రజావాణిలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ సదానందంకి ఫిర్యాదు చేశారు. పార్క్ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని అక్రమార్కులు, భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, అదే విధంగా లే అవుట్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. సాక్షాత్తు ప్రభుత్వ ఉద్యోగి 33 రోడ్డును అక్రమించుకుని, ఇంటి నిర్మాణం చేసారని, ఈ విషయంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయని, ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని, జిల్లా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూ కబ్జాదారులపై, అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన మున్సిపల్ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఒక్క హౌసింగ్‌బోర్డు కాలనీలోనే సుమారు 10కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి అక్రమణలకు గురైందని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని, లేని యెడల ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని మాజీ వార్డు సభ్యులు రవీచందర్ రెడ్డి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# బాధిత కుటుంబానికి కళాకారుల ఆత్మీయ ఆర్థిక సాయం



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** కళాకారుడు లంబాడిపల్లి గ్రామ వాస్తవ్యుడు మంద లచ్చయ్య కుమార్తె అనారోగ్యానికి గురై ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకున్న చిగురుమామిడి మండల రంగస్థల కళాకారులు తమకు తోచినంతలో ఆర్థిక సాయాన్ని సోమవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వారి స్వగృహానికి వెళ్ళి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపి ఓదార్చారు. బాధిత కుటుంబ ఆర్థికస్థితి దయనీయంగా ఉండటాన్ని చూసి చలించిపోయామని తోటి కళాకారులు తెలిపారు. ఇందులో కళాకారుల జిల్లా కమిటీ అధ్యక్షులు వంగ సుధాకర్, మండల కళాకారులు రామోజు రాజ్‌కుమార్, చందబోయిన పరశురాములు, మల్లయ్య, ముసాపురి సంపత్, గందె రాములు, కాటం సంపత్‌రెడ్డి, పెనుకుల తిరుపతి, కుతాడి కొమురయ్య, సీత అనిల్, జక్కుల బాబు, జెట్టి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహదం

**సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్**



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** నేరాల నియంత్రణకు సిసి కెమరాలు దోహద పడుతాయని సిరిసిల్ల రూరల్ సిఐ సదన్ కుమార్ అన్నారు. ముస్తాబాద్ మండలం పిట్టల కాలనీలో ఏర్పాటు చేసిన సిసి కెమరాలను సిఐ సదన్ కుమార్, ముస్తాబాద్ ఎస్ఐ శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సదన్ కుమార్ మాట్లాడుతూ సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నేరస్థులను సులువుగా గుర్తించవచ్చని, తద్వారా సిసి కెమరాలు ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చని చెప్పారు. ఒక సిసి కెమరా వంద మంది పోలీసులతో సమానమని, ప్రతీ ఒక్కరూ వారి వారి ఇండ్లు, గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద, వీధుల్లో సిసి కెమరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతు బంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు పాల్గొన్నారు.

## పలు ఫర్టిలైజర్ షాపుల్లో రికార్డుల తనిఖీ



**జూలపల్లి,ప్రభాతవార్త :** ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ,మేరకు సోమవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,పలు ఫిర్టిలైజర్ షాపుల్లో పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్,మండల వ్యవసాయ అధికారి ప్రత్యూష తనిఖీ చేశారు. మండలంలో ప్రైవేటు సొసైటీ కలుపుకొని 94 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు. అనంతరం షాపులలో రికార్డులు తనిఖీ చేసి అధిక ధరకు ఎరువుల అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎరువులు అమ్మేటప్పుడు ఈపిఓఎస్ యంత్రం ద్వారా అమ్మకాలు చేపట్టాలని,డీలర్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని సూచించారు.

# సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శిగా భీష్మ చారి



**ఓదెల, ప్రభాత వార్త:** సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యవర్గం 8 ఇంక్లైన్ కాలనీలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరగగా ఓదెల మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ మెరుగు భీష్మచారి ని జాతీయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటి, ఫౌండేషన్ సభ్యులు భీష్మచారిని ఘనంగా సన్మానించారు. జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ భీష్మాచారి మరెన్నో ఉన్నత పదవులు పొందాలని శ్రావణ్ కుమార్, లింగమూర్తి, లయన్ త్రివేది, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, అబ్బిడిపల్లి గ్రామ సర్పంచ్ ఒజ్జ కోమలత శ్రీనివాస్, ఓదెల సదాశయ ఫౌండేసన్ సభ్యులు డాక్టర్ వేణు, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేష్, భీమనపల్లి పృథ్వీరాజ్, ఆడెపు భాస్కర్, సత్యం, సంతోష్, రాజు, నిఖిల్, మల్లేశం, వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమ వెంచర్ల పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కోనరావుపేట మండలం కొలనూర్ గ్రామంలో వెలిసిన అక్రమ వెంచర్ల పై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 12 ఎకరాల వ్యవసాయ భూమిలో వెంచర్‌గా తయారు చేసి, ప్లాట్లను విక్రయిస్తున్నారని అన్నారు. దీనిలో గ్రామ పంచాయతీకి రావాల్సిన 1-0 గుంటల భూమి రావాల్సి ఉంది, కానీ వాటిని పంచాయతీకి ఇవ్వకుండా ప్లాట్లుగా అమ్మేస్తున్నారని ఆరోపించారు. అట్టి భూమి సర్వే నెంబర్ 704ఎ,472ఈ,671డి,702సి,732లో భూమి పంచాయతీకి రావాలన్నారు. ఇట్టి భూమిని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వీరబోయిన తిరుపతి యాదవ్,సురేష్,తిరుపతి,కమలాకర్‌లు కలెక్టర్‌ను ఫిర్యాదులో కోరారు.

## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** రామగుండం కార్పొరేషన్ 18వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్క రాజు తండ్రి మార్క స్వామి ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఈ మేరకు సోమవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.మృతుడు మార్క స్వామి చిత్ర పటానికి ముందుగా పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, శంకర్ నాయక్, అఫ్సర్, అవినాష్, అజయ్, సర్వోత్తమ్ రెడ్డి తదితరులున్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన దుకిరే రాజు ఇటీవల మృతి చెందగా సమాచారం అందుకున్న టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ తన అనుచర బృందంతో సోమవారం ఆ గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కిలోల బియ్యాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మృతుని కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. పిల్లల చదువు బాధ్యత నేను తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట టిజిపిఏ జిల్లా అధ్యక్షుడు జీడి వెంకట స్వామి, ఆర్యక్షత్రియ యువసేన నాయకుడు గుండెకారి మధుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవి ని కలిసిన సంపత్ నంది

**- హర్షం వ్యక్తం చేసిన మిత్రులు**



**ఓదెల, ప్రభాత వార్త:** పద్మ విభూషణ్ అవార్డు వచ్చిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి ని సోమవారం డైరెక్టర్ సంపత్ నంది కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ నంది చిన్ననాటి మిత్రులు గడిగొప్పుల సంతోష్, అల్లంకి శేషుమూర్తి, డాక్టర్ భీష్మాచారి, డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, శంకర్, మాటేటి రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ కనుమరుగు : జువ్వాడి నర్సింగరావు

**- కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ మాజీ చైర్మెన్ వేణుగోపాల్**

**- రెండు వందలకు పైగా కాంగ్రెస్‌లో చేరిక**



**కోరుట్ల, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో జీర్ణించుకోలేదని మాజీ ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 6నెలలో్ల కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మతి భ్రమించి మాట్లాడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల తర్వాత కోరుట్లలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని, రాష్ట్రంలో బీఆర్ఎస్ కనుమరుగౌతుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కోరుట్ల మున్సిపల్ మాజీ చైర్మెన్ శీలం వేణుగోపాల్‌తో పాటూ సుమారు 2వందలకు పైగా పలు పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా రెండు హామీలను నెరవేర్చారని, రాబోయే రోజుల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు తిరగబడుతున్నారని, మెట్‌పల్లి ఖాదీబోర్డుపై ఎంక్వైరీ చేయించి అవినీతి వెలికితీస్తామన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో అక్రమాలు, అవినీతిని కాంగ్రెస్ పార్టీ బయటపెడుతుందన్నారు. 10సంవత్సరాలు అధికారంలోకి ఉన్న బీఆర్ఎస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గానికి చేసింది ఏమిలేదని, కాంగ్రెస్ పార్టీపైనే ప్రజలు మొగ్గ చూపుతున్నారన్నారు. మాజీ ఎంపీ, ఎమె ్మల్సీ కవితలు ఇటీవల మాట్లాడుతూ మూడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు వేస్తున్నారని అసత్య ఆరోపణలు చేశారని, 10సంవత్సరాలు పాటూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఎంతో మంది కేసులు చేశారన్నారు. కోరుట్ల నియోజకవర్గం, రాష్ట్రంలో అక్రమాలకు కేరాఫ్‌గా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల్లోని పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయే రోజుల్లో రెండు మున్సిపాలిటీల్లో, కోరుట్ల నియోజకవర్గాల్లో అన్ని మండలాల్లో సైతం అవిశ్వాసం పెట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కొంతం రాజం, ఉపాధ్యక్షుడు ఎంఎ.నయీం, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆడెపు మధు, ఎంబెరి నాగభూషణంలతో పాటూ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ



**కోరుట్ల, ప్రభాతవార్త :** జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కోరుట్ల చెందిన ఒకినావా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ విద్యార్థులు 11పతకాలు సాధించినట్లు కోచ్ అల్లె రమేష్ తెలిపారు. ఈ నెల 28న పద్మనాయక ఫంక్షన్ హాల్ మంచిర్యాల్‌లో 1వ ఇంటర్నేషనల్ కరాటే పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేషనల్ ఓపెన్ టీ ఆల్ స్టైల్స్ కరాటే చాంఫియన్ షిప్ -2024, జాతీయ కరాటే పోటీల్లో కోరుట్ల చెందిన విద్యార్థులు పోటీపడగా షణ్ముఖ తేజ్ 2బంగారు, విఘ్నేష్, శ్రీమహా 1బంగారు, హాసిని 1బంగారు, వెండి, జాహ్నవి, వరుణ్‌లు 1బంగారు, కాంస్య, బాస్సిదర్ 1కాంస్య పతకాలు సాధించారు. మొత్తం 7బంగారు, 1వెండి, 3కాంస్య పతకాలు సాధించగా, టోర్నమెంట్ ఆర్గనైజర్ నాగలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను ద్యావనపల్లి సాయి, వసంత్‌కుమార్, శ్రీనివాస్, మన్నన్, రమేష్‌లు అభినందించారు.

# రాయికల్ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లపై అవిశ్వాస తీర్మానంపై వినతి

**రాయికల్, ప్రభాతవార్త :** రాయికల్ మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మెన్‌లపై అవిశ్వాసం పెట్టాలంటూ జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్‌బాషా, అడిషనల్ కలెక్టర్ దివాకరలకు 8మంది కౌన్సిలర్లు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లపై అసమ్మతితో అవిశ్వాసానికి వినతి చేసినట్లు కౌన్సిలర్లు తెలిపారు.



# ప్రజలు లేని గ్రామసభలు

**- జనం లేక వెలవెలబోయిన సామాజిక తనిఖీ గ్రామ సభలు**

**- కోరం లేకుండానే సభల నిర్వహణ**

**- నామామంత్రంగా సభల పై స్థానికుల ఆగ్రహం**

**- అవకతకల పై ప్రజల్లోకి తీసుకెళ్లని తనిఖీ బృంద సభ్యులు**

**- ఉన్నతాధికారులు దృష్టి సారించాలంటున్న ప్రజలు**





**కోనరావుపేట,ప్రభాతవార్త:** జాతీయ ఉపాధి హామీ పథకంను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతియేటా సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో విచారణ చేపడుతోంది. ప్రతి యేడాది గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పనులు ఎలా నిర్వహించారనీ, ఎన్ని మొక్కలు నాటారని, వాటిని పరిరక్షణ చర్యలు ఏమి తీసుకున్నారని, అలాగే కూలీలకు సరైనా వేతనాలు అందయా, అందితే ఎంత కూలీ చెల్లించారనే విచారణను గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి విచారణ చేపడతారు. గ్రామాల్లో విచారణ పూర్తి కావడంతోనే గ్రామ పంచాయతీ అవరణలో గ్రామ సభ నిర్వహించి, అందులో జరిగిన పనుల వివరాలతో పాటు అవకతకల పై ప్రజలు ముందు ఉంచుతారు. ఈ సభ ఏర్పాటుకు ముందు రోజు ఊరంతా డప్పు వేయించడం లేక పంచాయతీ మైక్ ద్వారా సమాచారం అందిస్తారు. గ్రామ సభలో సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ సభ్యడు,వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, కూలీలు, ప్రజలు ఉండాల్సి ఉంటుంది. కానీ అలాంటి చర్యలు చేపట్టకుండా నామమాత్రంగా గ్రామ సభలు నిర్వహించి, చేతులు దులుపుకున్నారు. గ్రామ పంచాయతీ అవరణలో నిర్వహించాల్సిన సమాజిక తనిఖీ గ్రామ సభలు పంచాయతీ కార్యాలయంలో లోపల నిర్వహించడం, అందులో వార్డు సభ్యులు లేకపోవడం, స్థానిక ప్రజలు లేకపోవడం, వారికి సంబంధించిన వారిని ఉండేలా ముందుగానే ఏర్పాటు చేసుకోని, గ్రామ సభలు నిర్వహించడం పై సర్వత్ర వ్యతిరేకత వచ్చింది. అందులో భాగంగా కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉండగా, ఈ యేడాది ఉపాది హామీ పథకం సమాజిక తనిఖీ బృందాలు ఈ నెల 25న గ్రామాల్లో విచారణ చేపట్టి, గ్రామ సభలు నిర్వహించడం ప్రారంభించారు. మండలంలో ఈ బృందాలు రెండు విడుతలుగా గ్రామ సభలు నిర్వహిస్తారు.అందులో భాగంగా సోమవారంతో గ్రామ సభల నిర్వహణ పూర్తి చేసుకున్నారు. నేటితో గ్రామ సభల నిర్వహణ పూర్తి చేసుకున్నారు. కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో అవరణలో 14వ విడుత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించనున్నారు. ఈ వేదికలో ఉన్నతాధికారులు హాజరు కాగా, గ్రామాల్లో జరిగిన అవకతవకల పై నివేధిక చదివి వినిపిస్తారు. అంతటితో సామాజిక తనిఖీ బృందం పనులు ముగిసిపోతాయి. కానీ గ్రామాల్లో చేపట్టిన విచారణలో మాత్రం పారదర్శంగా నిర్వహించలేదని అన్ని గ్రామాల్లో ఆరోపణలు చేశారు. కాగా గ్రామానికి వచ్చిన సామాజిక తనిఖీ బృందాలను ముందుగానే ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పంచాయతీ కార్యదర్శులు మచ్చిక చేసుకున్నారనే ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాగే కొందరు ఈజీఎస్ సిబ్బంది మాత్రం వారికి నచ్చిన గ్రామాలకు బృందాలను పంపించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా ఒక్క ఎత్తైతే గ్రామాల్లో చేపట్టిన ఉపాధి హామీ పథకంలో పలు అవకతవకలు బయట పడ్డాయి. బినామీ కూలీల పేరిట కూలీలు కాజేయగా, కొన్ని గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణంలో జరిగిన అవినీతిలో భాగంగా తిరిగి డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. కొందరు సర్పంచ్‌ల కుటుంబ సభ్యులు ఉపాధి హామీ పనులకు వెళ్లకున్నా పని చేసినట్లు మస్టర్ వేయించుకోవడం బృందం గ్రామ సభలో బయటపెట్టారు. పంచాయతీ కార్యదర్శులు కొందరు కూలీలకు చెల్లించాల్సిన కూలీ డబ్బులు ఇవ్వకుండానే నొక్కినట్లు తెలింది. గ్రామాల్లో రోడ్డుకు ఇరువైపులా నాటిన చెట్లు పెరుగుకపోయిన, వాటికి చెల్లించిన కూలీ డబ్బుల అవనీతి పై తేలింది. అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు చేసిన అవినీతిలు చాలా బయటకు వచ్చాయి. వీటి అన్నింటి పై మంగళవారం నిర్వహించే ప్రజా వేదికలో ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది.

# కోరుట్ల వార్త



## ఎమ్మెల్యే ఆది శ్రీనుకు ఘన సన్మానం



**కథలాపూర్, ప్రభాతవార్త :** వేములవాడ నియోజకవర్గ ఎమె ్మల్యేగా ఆది శ్రీనివాస్ విజయం సాధించాలని కోరుతూ కాం గ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వెగ్యారపు శ్రీహరి కలియుగ వైకుంఠ దైవం తిరుమల వేంకటేశ్వరస్వామిని దర్శించుకొని తలనీలాలు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్‌ను కలిసి ప్రసాదం అందజేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, బీసీసెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగాగౌడ్, నాయకులు వెలిజాల సత్యనారాయణ, వెగ్యారపు శ్రీధర్, తీపిరెడ్డి అనంతరెడ్డి పాల్గొన్నారు.


## సెల్ టవర్ నిర్మాణం ఆపాలంటూ వినతి



**రాయికల్, ప్రభాతవార్త :** పట్టణంలోని 9వ వార్డులోని చొప్పరి భూమయ్య ఇంటి వద్ద కొత్తగా సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారని, ఆట్టి నిర్మాణ పనులను ఆపాలని కోరుతూ వార్డు ప్రజలు మున్సిపల్ కమీషనర్‌కు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల జనవాసాల మధ్య 5జీ టవర్ నిర్మాణం చేపడుతున్నారని, ఈ సెల్ టవర్‌తో రేడియేషన్ ప్రభావంతో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఇట్టి నిర్మాణ పనులను ఆపివేసి, పట్టణానికి దూరంగా సెల్‌టవర్ ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ మ్యాకల అనురాధ, పట్టణాధ్యక్షుడు మ్యాకల రమేష్, యూత్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, కార్యదర్శి మహిపాల్, నర్సయ్య, రాకేష్, శ్రీకాంత్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో ఉచిత వైద్య శిబిరం

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలంలోని రామన్నపేట గ్రామంలో సోమవారం కరీంనగర్ కు చెందిన సన్‌షైన్ హస్పటల్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కాగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బందికి సహకరించి శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ వైస్ ఎంపిపి గడ్డం మల్లారెడ్డి, వైద్యులు శిరీష, పంచాయతీ కారోబార్ ఆనంద్, గుండేటి వినయ్ పాల్గొన్నారు.



# 0 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు

**ఆల్బెండో జోల్ మాత్రలు పంపిణీ చేయాలి**

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** 0 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అల్బెండో జోల్ 400 ఎమ్జీ మాత్రలను వేయించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబందిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజావాణి అనంతరం నేషనల్ డివార్మింగ్‌డే సందర్బంగా జిల్లా అదికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరీ 12 రోజున పిల్లలకు ఈ ఆల్బెండో జోల్ 400 ఎమ్జీ మాత్రను పంపిణీ చేస్తారని,ఈరోజు ఎవరైనా పిల్లలు హాజరు కానివారు ఉంటే వారికి అందరికీ ఈ మాత్ర అందించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ మాత్ర పిల్లలకు మధ్యాహ్నం భోజనం తిన్న తర్వాత మాత్రమే ఇవ్వాలని ఖాళీ కడుపుతో వేసుకున్నట్లయితే వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉండే విద్యార్థులకు రెండు రోజుల ముందు నుండే ఈ మాత్ర గురించి అవగాహన కల్పించాలని,వేసుకోకపోవడం వల్ల వచ్చే లాభాలను బోర్డుపైన డిస్ప్లే చేయించాలని సూచించారు.0 నుండి 2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అంగన్వాడీలు సగం మాత్రను కాచి చల్లార్చిన ఒక చెంచా నీటిలో కలిపి తాగించాలని,ఒకరికి ఇచ్చిన దానిలోనే ఇంకొకరికి ఇవ్వకుండా కడిగిన తర్వాత ఇవ్వాలని తెలిపారు.2 నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండో జోల్ మాత్రను చప్పరించే విధంగా,అలాగే 3 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు నమిలి మింగేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.10 తరగతి వరకు చదువుకొని తర్వాత చదువు మానేసి పనిచేసే వారిని గుర్తించి వారికి కూడా ఈ టాబ్లెట్ వేయించే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ,ప్రైవేట్ స్కూల్స్ లలో క్లాస్ టీచర్ మాత్రమే పిల్లలకు వేసేలా చూడాలని,జూనియర్ కాలేజిలలో ప్రిన్సిపల్స్,లెక్చరర్స్,క్లాస్‌లో బోర్డుపై తేదితో సహా డిస్ప్లే చేయాలని పేర్కొన్నారు.ఎంపిడివోలు మెడికల్ ఆఫీసర్స్ కో ఆర్డినేటర్ చేసుకోవాలని ఐకెపి డ్వాక్ర మహిళలు,పంచాయతీ సెక్రటరీలు గ్రామాలలో ,మున్సిపాలిటీలో ఒక రోజు ముందు టాంటాం వేయించి అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.టివిలలో స్క్రోలింగ్,ప్రింట్ మీడియాలో అవగాహన కల్పించాలని జిల్లా పౌర సంబంధాల అధికారిణి కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు,రాజేశ్వర్,మధు,కలెక్టరేట్,ఏఓ హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలకై తగిన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబందిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడివోసిలోని సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు రాసే విద్యార్థులకు తీసుకోవాల్సిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి వెళ్లే విధంగా బస్సులు ఎక్కువగా సకాలంలో పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకునే విధంగా వేయించాలని ఆర్టీసి అధికారులకు కలెక్టర్ సూచించారు.జిరాక్స్ సెంటర్లో పరీక్ష పేపర్ డౌన్‌లోడ్ చేసి ప్రింట్ చేయించాల్సి ఉంటుందని,విద్యార్థులు పరీక్ష రాసే సెంటర్ వద్ద నిరంతర విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులు పరీక్షా రాసే కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఒక ఆశావర్కర్‌ను అవసరమైన మందులతో అందుబాటులో ఉండే విధంగా పరీక్షకు ఒక గంట ముందు పరీక్షా పూర్తి అయిన తర్వాత ఒక అరగంట తర్వాత వెళ్లిపోయే విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పరీక్ష కేంద్రాలలో త్రాగునీటి వసతి కల్పించాలని మున్సిపల్ అదికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు,రాజేశ్వర్,మధు,కలెక్టరేట్ ఎఓ హన్మంతరావు,వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలిక పై వ్యక్తి హత్యాచారయత్నం

**- నిందితుడి ఫోక్స్ కేసు నమోదు**

**- అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు - నిమ్మపల్లిలో ఘటన**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** మైనర్ బాలిక పై ఓ వ్యక్తి హత్యాచారయత్నానికి ఒడిగట్టిన ఘటన కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన మానుక శంకర్ (55)అనే వ్యక్తి వరుసకు మనువరాలు అయ్యే 12 ఏండ్ల బాలిక పై హత్యాచారానికి పాల్పడ్డాడు. తన ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆ బాలికను చూసిన శంకర్, ఇదే అదునుగా బావించి ఈ ఘాతుకానికి పాల్పడడగా, ఆ బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం అందించింది.బాధిత కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, సోమవారం గ్రామంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారీ,చందుర్తి సీఐ కిరణ్‌కుమార్,ఎస్సై అంజనేయులు విచారణ చేపట్టారు. నిందితుడి పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## నోట్ బుక్స్,పెన్నులు అందజేసిన పూర్వ విద్యార్థి కన్నం భారత్

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండలం వడుకాపూర్ గ్రామంలో సోమవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కోరిక మేరకు 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల పరీక్షల నిమిత్తం సిలబస్‌లోని ముఖ్యమైన అంశాలు నోట్ చేయించడానికి అవసరమయ్యే 27 నోట్ బుక్స్‌ని,ఎగ్జామ్స్ రాయడానికి ఉపయోగపడే పెన్నులని అదే పాఠశాల 2010- 11వ సంవత్సర పూర్వ విద్యార్థి అయిన కన్నం భారత్ వాళ్ళ బ్యాచ్ అందరి సహకారంతో విద్యార్థులకి అందించడం జరిగింది. ఈ మంచిపనికి సహకరించిన తన మిత్రులందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



చైతన్య టెక్నో పాఠశాలలో

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కృష్ణానగర్‌లో గల చైతన్య టెక్నో పాఠశాలలో గత సంవత్సరం 2022-23 సంవత్సరంలో 10 జిపిఎస్ సాధించిన 15 మంది విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు.అందుకు కృషిచేసి విద్యార్థి జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు ఆయన ఎవరో కాదు మనందరికీ విద్యాబుద్దులు నేర్పే గురువులను పాఠశాల యాజమాన్యం వారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ముఖ్య అతిథిగా వచ్చిన ఎజీఎం రాజు,అకాడమీక్ కో ఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాద్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు.అంతే కాకుండా ప్రతి విద్యార్థి ఏ స్థాయికి చేరుకున్నప్పటికీ ఫలానా ఉపాధ్యాయుడు తన అభ్యున్నతికి కారణమని గర్వంగా చెప్పుకునేలా గురువుల ప్రవర్తన ఉండాలని వారు సూచించారు.అంతే కాకుండా విద్యార్థులు తాము చదువుతున్న రోజుల్లో జరిగిన సంఘటనలు జీవితాంతం గుర్తు పెట్టుకునే లాగా ఉండాలని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సచిన్,డీన్ శ్రీనివాస్,సిబ్యాచ్ ఇంచార్జీ వంశీకృష్ణ,పదవ తరగతి ఇంచార్జ్ రాజేంధర్,పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



## ప్రజాసమస్యలపై పోరాటం చేసిన నాయకుడు పెరుక మల్లారెడ్డి

**- కరీంనగర్ ఎంపి, బిజేపి జాతీయ ప్రధానాకార్యదర్శి బండి సంజయ్**



**గంగాధర,ప్రభాతవార్త:** నిత్యం ప్రజాసమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి క్రమశిక్షణ,పట్టుదలకు మారపేరుగా నిలిచిన వ్యక్తి పెరుక మల్లారెడ్డి అని కరీంనగర్ ఎంపి,బిజేపి జాతీయ ప్రధానాకార్యదర్శి బండి సంజయ్ కొనియాడారు. గంగాధర మండలం బిజేపి నాయకులు పెరుక మల్లారెడ్డి జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టవర్నమెంట్‌లో విజయం సాధించిన చింతకుంట జట్టుకు 30వేల నగదుతో పాటు బండిసంజయ్ ట్రోఫిని సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అందించి మాట్లాడారు.రెండవ బహుమతిగా గెలిచిన గంగాధర జట్టుకు 20వేలు అందజేశారు.చిన్నారులతో కూడిన క్రికెటన ట్రీంలకు సైతం బహుమతులు అందించారు.ఈ టోర్నిలో 64 టీంలు పాల్గొని 20రోజుల పాటు ఆటలు ఆడారు.ఈ సందర్బంగా పెరుక మల్లారెడ్డిని ప్రస్తావిస్తూ తన సొంత డబ్బులు ఖర్చుపెట్టి బిజేపిని బలోపేతం చేసిన నాయకుడు పెరుక మల్లారెడ్డి అని అన్నారు.తన కుమారుడు పెరుక శ్రవణ్‌క్రికెట్ టవర్నమెంట్ నిర్వహించడంతో పాటు తండ్రి ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు.వారి కుటుంబానికి అన్నివిదాల అండగా ఉంటానని హామి ఇచ్చారు.చర్లపల్లి గ్రామంలో 23లక్షలతో అంతర్గత సిసిరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈకార్యక్రమంలో బిజేపి పార్టి నాయకులు వైద రామానుజం,శిధర్‌రెడ్డి ,జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## ఫలించిన చొప్పదండి శాసనసభ్యుడు మేడిపల్లి సత్యం కృషి

**- నారాయణపూరం రిజర్వాయర్‌కు చేరుకున్న ఎల్లంపల్లి జలాలు**



**గంగాధర,ప్రభాతవార్త:** యాసంగి పంటలకు నీరు అందచడంలో బాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కృషి ఫలించింది. గంగాధర మండలం నారాయణపూర్ బ్యాలెన్సుడ్ రిజర్వాయర్‌కు ఎల్లంపెల్లి నీరు విడుదలై సోమవారం రిజర్వార్‌కు చేరడంతో రైతుల్లో ఆనందం వెల్లువిరిసింది.పంటలు ఎండిపోతాయి అన్న తరుణంలో ఇరుగేషన్ అధికారులతో చర్చించి మరమత్తులు సకాలంలో పూర్తి చేయించి,సమస్యను దృష్టికి తీసుకు వెళ్ళడంతో అధికారులు నీటిని విడుదల చేశారు.నారాయణపూర్‌కు నీరు అందుతున్నందన వందల ఎకరాలకు సాగునీరు అందుతుంది. సకాలంలో నీరు అందించి పంటలను కాపాడుతున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## కొండగట్టు అంజన్న దుకాణాల టెండర్ల ఆదాయం

# 1 కోటి 14 లక్షల 70వేల 950

**మల్యాల, ప్రభాత వార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో వచ్చే ఏప్రిల్ ఒకటి నుండి ఏడాది కాలపరిమితితో 13 రకాల దుకాణాల నిర్వహణకు గాను సోమవారం కరీంనగర్ ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయంలో టెండర్లను నిర్వహించారు. ఈ సందర్భంగా టెండర్ల ద్వారా గతంలో కంటే ఈసారి రూ. 1 కోటి 14 లక్షల 70వేల 950 ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# వరదకాలువ మరమ్మత్తులకు కృషి

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మండలంలో వరద కాలువ మరమ్మత్తులకు నిధులు మంజూరుకు కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మెట్‌పల్లి మండలంలో గతంలో వరదల కారణంగా రామలచ్చక్కపేట వద్ద దెబ్బతిన్న వరదకాలువను ఇరిగేషన్ అధికారులతో కలిసి నర్సింగరావు సోమవారం సందర్శించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ వరద కాలువ నీరు రైతులకు చాలా ఉపయోగకరమైనదని, కొన్ని చోట్ల కాలువ తెగిపోయి రైతులకు నీరు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నారాని నా దృష్టికి తీసుకవచ్చినారాని...అందుకే పరిశీలించడం జరిగిందన్నారు. గతంలో కాలువ మరమ్మత్తులకు ఎస్టిమేట్ వేసినా బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు ఇవ్వలేదని...ప్రస్తుతం సంబంధితా మంత్రితో మాట్లాడి నిధులు కేటాయింపుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ రాజ్‌మహ్మద్, ఇరిగేషన్ డిఈ లక్కంపల్లి అరుణ్, కాంగ్రెస్ మండల, పట్టణాధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, నాయకులు సుంకెట ఆనంద్, కాశీం, మర్రి సహదేవ్, మార్గం గంగాధర్, పిప్పెర రాజేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వరదకాలువ ఇసుక డంప్‌ల సీజ్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** వరద కాలువ నుండి ఇరిగేషన్ అధికారులు తీయించిన ఇసుక చోరికి గురవుతుందని...అట్టి ఇసుక డంప్‌ను సోమవారం రెవెన్యూ అధికారులు, పోలీసులు సోమవారం సీజ్ చేశారు. వరద కాలువలో నీటి ప్రవాహానికి ఇసుక అడ్డుగా ఉండడంతో గత కొన్నిరోజుల క్రితం ఇరిగేషన్ అధికారులు కాలువ వెంబడి ఇసుక తీయించి...కాలువ పక్కన పోయించారు. కాగా అట్టి ఇసుకను కొందరు ట్రాక్టర్‌లలో అక్రమంగా తరలిస్తున్న విషయం సోమవారం వరద కాలువ సందర్శనకు వచ్చిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో ఆయన తహసీల్దార్ శేఖర్‌తో ఫోన్‌లో ఈ విషయం తెలిపి...ప్రభుత్వ ఆస్థి అయిన ఇసుక నిల్వను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళడం ప్రభుత్వ ఆదాయానికి గండిపడినట్లేనని...వెంటనేఇసుక నిల్వలు వేలం వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి, నాయబ్ తహసీల్దార్ రాజ్ మహ్మద్, ఇరిగేషన్ డిఈ అరుణ్‌లు ఇసుక సీజ్‌చేస్తున్నట్లు ఉన్నతాధికారుల ఆదేశంతో వేలం వేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.


## పోలీసులకు జింక అప్పగింత



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన లంక సురేష్ అనే రైతు ఫారెస్ట్ అధికారి రత్నాకర్‌కు జింకను సోమవారం అప్పగించాడు. సురేష్‌కు తన పొలంలో గాయంతో ఉన్న జింక కనిపించగా ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించి జింకను ఫారెస్ట్ అధికారులు రత్నాకర్, శివాజీలకు అప్పగించాడు. కాగా సురేష్‌ను గ్రామస్థులు, సే న్నహితులు అభినందించారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఫ్యాక్స్ వైస్‌చైర్మెన్ రాజేందర్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** ఫ్యాక్స్ వైస్ చైర్మెన్, రత్నాపూర్ మాజీ సర్పంచ్ భర్త, తెలంగాణ ఉద్యమ నేత, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొండ రాజేందర్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. కాగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి, పిసిసి డెలిగేట్ సభ్యుడు జువ్వాడి నర్సింగరావు సమక్షంలో పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట నాయకులు కొండ్ర మహేందర్, గొల్కొండ శ్రీనివాస్, మల్లేష్, మంగలి లింబాద్రి, ముత్యాల సంతోష్, కళ్యాణ్, సాయన్న, గంగారాం, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ చైర్మెన్ అవినీతి అక్రమాలపై


# బహిరంగ చర్చకు సిద్ధమా?



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(జువ్వాడి భవన్)లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఇట్టి సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలకు ఆకర్షితులై కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్‌లో నలుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్, పలువురు నాయకులు చేరగా వారిపై ఇద్దరు, ముగ్గురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు చైర్మెన్‌కు కొమ్ముకాస్తున్న కొందరు లీడర్లు అనవసర నిందలు మోపుతూ భూకబ్జాదారులని, అవినీతిపరులని ఆరోపించడం సబబుకాదని నాలుగు సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కానరాని అవినీతి ఇప్పుడేలా కనిపిస్తున్నాయని కాంగ్రెస్‌లో చేరగానే మంచివాళ్ళు చెడ్డవాళ్ళు ఎలా అయ్యారాని ప్రశ్నించారు. ఇప్పుడు మాకౌన్సిలర్లపై అరోపణలు చేస్తున్న బిఆర్ఎస్‌పార్టీ కౌన్సిలర్లు అస్తులు, కౌన్సిలరులుగా గెలవక ముందు ఎంత ఉండే ఇప్పుడు ఎంత అయ్యాయని బహిరంగచర్చ పెడదామని సవాల్ విసిరారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో గెలిచిన కౌన్సిలర్లని చేర్చుకున్నప్పుడు మీ బుద్ధి ఏమైందని ప్రశ్నించారు. చైర్మెన్ అవినీతిబండారం బయటపెడతామని ప్రభుత్వ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసి ప్రహారీగోడ నిర్మాణం ఎలా చేపట్టాడని అధికారం అడ్డుపెట్టుకుని పాత పెట్రోల్ బంక్ పక్కన నుండి దామోదర్‌రావు వకీల్ రోడ్డు విస్తరణ పనులకు చైర్మెన్ ఆస్థులకు ఇబ్బందిగా మారుతుందని ప్రజలు ఎంత ఇబ్బంది ఎదుర్కొంటున్న విస్తరణ పనులను అడ్డుకుంటున్న చైర్మెన్ తక్షణమే తనపదవికీ రాజీనామా చేసి రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రహదారి విస్తరణ పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. మరోసారి మా నాయకుడిపైన గాని, మాపార్టీలో చేరిన కౌన్సిలర్లపైన గాని అవాకులు, చవాకులు పేలిస్తే క్షేత్రస్థాయిలో ప్రతిఘటించి తగిన బుద్ధి చెబుతామని ఖబడ్దార్ అంటూ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇన్నిరోజులు ఎవరూ భూకబ్జాలకు పాల్పడ్డారో ప్రజలంతా గమనిస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉల్లెందుల రమేష్, పట్టణా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమిడి శివ, బర్ల వంశీ, కంబ సురేష్, బర్ల రమేష్, 6వ వార్డు ఇంచార్జి పొన్నాల ఎల్లేష్, దేవులపల్లి శంకర్, తాండ్ర గిరిధర్, సంతోష్, సుమిత్, బర్లసురీ, తదితరులు పాల్గొన్నారు.

## జువ్వాడిని సన్మానించిన 11వ వార్డు పద్మశాలి సంఘ అధ్యక్షుడు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావుని పట్టణంలోని 11వ వార్డు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు జడల తిరుపతి శాలువతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ మేరకు జువ్వాడి మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్య క్రమంలో గౌరవాధ్యక్షుడు రాంపల్లి కిషన్, సభ్యులు చిలువేరి ప్రసాద్, పసునూరి నారాయణ, రంగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## జ్ఞానోదయలో వీడ్కోలు క్రీడా కార్యక్రమాలు ప్రారంభం



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పిజీకళాశాల వారి ఆధ్వర్యంలో మరికొద్ది రోజుల్లో జరగనున్న జ్ఞానోదయ డిగ్రీ ఫైనల్ విద్యార్థుల వీడ్కోలు వార్షికోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం సాంస్కృతిక క్రీడా కార్యక్రమాలను ప్రారంభమయ్యాయి. ఈ మేరకు కరస్పాండెంట్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసికోల్లాసంతో పాటు స్నేహపూర్వక సంబంధాలను పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కెవి సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

## చక్కెర కర్మాగారం పునరుద్దరణకమిటి ఏర్పాటు హర్షణీయం

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేయడం హర్షణీయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి సోమవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే ఉద్దేశ్యంతో చక్కెర కర్మాగారాలు తెరవడానికి పునరుద్ధరణ కమిటిచైర్మెన్‌గా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును నియమించడం వల్ల ఈ ప్రాంత రైతులకు మేలు జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కమిటి ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** జగిత్యాల ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఇందిరమ్మ చౌరస్తా వద్ద నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమసాగర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ సోమవారం నిర్వహించారు. అందులో భాగంగా 15 మోటార్ సైకిల్‌లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి బండి యాజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈమేరకు ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ఆర్‌సి, లైసెన్స్, ఇన్సూరెన్స్, ఇతరధృవ పత్రాలను కల్గి ఉండాలన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్ గ్రామ సర్పంచ్ దాసరి పోశెట్టికి అంబేద్కర్ యువజనస ంఘ సభ్యులు సోమవారం సన్మానం చేశారు. ఐదు సంవత్సరాల పదవి కాలం పూర ఇత చేసుకున్న సందర్భంగా సర్పంచ్‌కి చిరు సన్మానం జరిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లక్కం శ్రీనివాస్, ఉప అధ్యక్షుడు కత్తి గంగారాం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** మండలంలోని యామాపూర్ గ్రామ సర్పంచ్ తలారీ మనీషా ఆనంద్ సోమవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాం గ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే కేశాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్ల రమేష్‌మీనా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే అమ్మక్కపేట ఎంపిటిసి భర్త సుదర్శన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి కాంగ్రెస్ కండువ కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కూడ శ్రీకాంత్, యామాపూర్ ఎంపిటిసి వివేకవర్ధిని, మహేష్, పొనకంటి వెంకట్, రాములు, దేశెట్టి రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అవిశ్వాసం అబద్ధం

**- స్వార్థపరులు బురదజల్లే ప్రయత్నం**

**- మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా, కౌన్సిలర్లు**



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త :** గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో సిరిసిల్ల మున్సిపాలిటీలో అవిశ్వాసం అని జరుగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, కౌన్సిలర్లు తెలిపారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన సిరిసిల్ల నియోజకవర్గ స్థాయి సర్వసభ్య సమావేశానికి ఐదారుగురు కౌన్సిలర్లు వ్యక్తిగత కారణాలతో హజరు కాకపోవడంతో కొందరు స్వార్థపరులు బిఆర్ఎస్‌పై బురదజల్లేందుకు అవిశ్వాసం అంటూ అసత్య ప్రచారం చేశారని తెలిపారు. మున్సిపల్‌పై ఎలాంటి అవిశ్వాసం లేదని బిఆర్ఎస్ రాష్ట్ర అద్యక్షులు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నాయకత్వంలో తామంత ఐకమత్యంగా పని చేస్తున్నామని తెలిపారు. పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ముందుకు సాగుతామని చైర్‌పర్సన్ జిందం కళ తెలిపారు. అలాగే పట్టణంలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిండానికి కెసిఆర్ గతంలో సిరిసిల్ల మున్సిపల్‌కు 40 కోట్ల రూపాయలు కేటాయించారని ఆ పనులు టెండర్ దశ పూర్తయినప్పటికి కొత్త ప్రభుత్వ ఆదేశాలతో నిలిపివేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిధులను వెంటనే విడుదల చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలపై ప్రతి విద్యార్థికి అవగాహన ఉండాలి

**- అవగాహన సదస్సులో సిరిసిల్ల పట్టణ సిఐ రఘుపతి**



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 29, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియమాలు, సిగ్నల్స్ పై ప్రతి ఒక విద్యార్థికి అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలు తగ్గించవచ్చని సిరిసిల్ల పట్టణ సిఐ రఘుపతి అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని మహర్షి పాఠశాలలో విదార్థినీ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేష్ క్లాసెస్‌లో బాగంగా ట్రాఫిక్ నియమాలు, ట్రాపిక్ సిగ్నల్స్, సైన్‌బోర్డ్సు, ఎంవి యాక్ట్, హెల్మెట్ వాహనాల చట్టాలు తదితర అంశాలపై ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆద్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ రఘుపతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నియమాలపై అవగాహన ఉంటే రోడ్డు ప్రమాదాలు జరుగకుండ నివారించవచ్చన్నారు. విద్యార్థులు హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలు, ట్రాఫిక్ సిగ్నల్స్ పై తల్లిదండ్రులకు, స్నేహితులకు, బందువులకు అవగాహన కల్పించాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్తాబాద్ మండలంలో బిఆర్ఎస్‌కి భారీ షాక్

**- కెటిఆర్ నియంతృత్వ పోకడలతో విసిగిపోయామంటున్న జడ్పిటిసి గుండం నర్సయ్య**



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. సోమవారం ముస్తాబాద్ జడ్పిటిసి సభ్యులు గుండం నర్సయ్య తన పదవీకి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన ఆధ్వర్యంలో మండలానికి చెందిన 08 మంది సర్పంచ్‌లు సైతం రాజీనామాలు చేశారు. వారితోపాటు మాజీ జడ్పిటిసి మేరుగు యాదగిరి గౌడ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్ రావులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేశారు. కెటిఆర్ నియంతృత్వ పోకడలకు విసుగు చెంది, తమ రాజీనామాలు ప్రకటిస్తున్నట్లు తెలిపిన గుండం నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కలకొండ కిషన్ రావు మాట్లాడారు. అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్ర మంత్రిగా స్థానిక సర్పంచ్‌ల బాధలని పట్టించుకోఇన కెటిఆర్, ఇప్పుడు కేవలం ఒక ఎమ్మెల్యే హోదాలో సర్పంచ్‌ల బాధలను తీరుస్తాననడం హ్యాస్యాస్పదమని అన్నారు. ముస్తాబాద్ మండల జడ్పిటిసి సభ్యులు గుండం నర్సయ్య మాట్లాడుతూ కెటిఆర్ పోయే వాళ్లు పోతారు... ఉండే వాళ్లు ఉంటారు... మేము ఎవరినీ బతిమాలుకోవాల్సిన అవసరం లేదనటం ఆయన నియంతృత్వ పోకడకు నిదర్శనమని అన్నారు. కెటిఆర్ అహంకారమే నేడు ప్రభుత్వ మార్పుకు నిదర్శనం అంటూ మండిపడ్డారు. కేవలం కల్వకుంట్ల ఫ్యామిలీ మాత్రమే గత తొమ్మిది సంవత్సరాలలో అభివృద్ధి చెందిందని నిందించారు. అధికార అహం దిగితేనయినా కింది స్థాయి నాయకులు, సర్పంచ్‌లు, జడ్పిటిసిలు గుర్తుకు వస్తారని ఆశాభావంతో ఉన్న మాకు, ఆయన నియంత పోకడలే మళ్లీ దర్శనమిస్తున్నాయని అన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలచే తిరస్కరించబడిన కెటిఆర్ అహం మాత్రం ఇసుమంతైన తగ్గకపోవడం దొరతనానికి నిదర్శనం అన్నారు. కనీస గుర్తింపు లేని చోట మండలం అభివృద్ధి కోసం, ప్రజా అవసరాల కోసం తప్పనిసరిగా పార్టీలో కొనసాగాల్సి వచ్చిందంటూ గుండం నర్సయ్య వాపోయారు. కెటిఆర్ ఇప్పటికైనా తన నియంతృత్వ పోడకలను వదులుకోకపోతే పార్టీకి మరింత నష్టం వాటిల్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక మాతృశ్రీ గార్డెన్‌లో దాదాపుగా వెయ్యి మంది బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రాకుండా ప్రయత్నిస్తామని హెచ్చరించారు. రేపు జరుగబోయే జాయినింగ్ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కనమేని చక్రధర్ రెడ్డి, అంజన్ రావు, వేణు రావు, సురభి సురేందర్ రావు, సర్పంచ్‌లు అగ్రహారం లక్ష్మణ్, జగ్గా నరేష్, బద్ది కళ్యాణి భాను, రేసు లక్ష్మి మల్లేశం, లకావత్ శ్రీనివాస్, భూక్య దేవేందర్‌లతోపాటు మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు


**- వార్డెన్ రవీంద్ర స్వామి**



**చందుర్తి, ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ కులాల సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరిగిందని సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్ర స్వామి తెలిపారు. చందుర్తి ఎస్సీ సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక తరగతులను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చందుర్తి వసతి గృహ పరిధిలో 28 మంది విద్యార్థులకు సిరిసిల్ల అంబేద్కర్ భవన్‌లో పదవ తరగతి పరీక్షలపై అవగహన కల్పించి ప్రత్యేక తరగతులను నిర్వహించారు. వసతి గృహ సంక్షేమాధికారి రవీంద్ర స్వామి విద్యార్థులకు వాహనాలను సమకూర్చి ప్రత్యేక తరగతులకు తరలించారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీంద్ర స్వామి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని అన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని అన్నారు. అలాగే సైన్స్ ఫేర్‌లో కూడా విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలం మల్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో సోమవారం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పదవీ కాలం ముగియడంతో ఐదు సంవత్సరాలు పని చేసిన సిబ్బందిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. పంచాయతీ కార్యదర్శి నరేందర్, వార్డు సభ్యులు నరేందర్, ప్రసాద్, లోకోజీ సతీష్, గొర్రె నందం, ఈసారి నాంపల్లి, మమత, సమత, స్వప్న తదితరులున్నారు.



# రాజన్న సిరిసిల్ల వార్త

## అంగన్వాడీ కేంద్రానికి ఫర్నీచర్ అందజేత



**రామగిరి-ప్రభాతవార్త :** ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని రామగిరి మండలం బేగంపేట అంగన్వాడీ కేంద్రానికి గాదగోని నరేష్ స్నేహ దంపతుల కుమారుడు కియాన్ ఆర్యన్ ఫర్నీచర్ అందజేశారు. అంగన్వాడీ పాఠశాలలో చదివే చిన్నారుల సౌకర్యార్థం ఫర్నీచర్ అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వేముల కరుణ రాజన్న, అంగన్వాడీ టీచర్ కోండ్ర సుమతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి మండలంలో విద్యుత్ సరఫరాలో మంగళవారం అంతరాయం ఉంటుందని చందుర్తి సెస్ ఎఈ మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుద్రంగి 33 కెవి లైన్, మర్రిగడ్డ 33 కెవి లైన్ మెంటెనెన్స్ (మరమ్మత్తుల) నేపథ్యంలో మల్యాల, మర్రిగడ్డ, తిమ్మాపూర్, రుద్రంగి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అనంతపల్లి, మూడపల్లి, నర్సింగపూర్, తిమ్మాపూర్, ఆశిరెడ్డిపల్లి, ఎన్గల్, జోగాపూర్, మల్యాల, చెరువుకుంటపల్లిట, చందుర్తి, రుద్రంగిలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు గమనించాలని అన్నారు.

## వాయిదా పడ్డ సింగల్ విండో చైర్మన్ ఎన్నిక



**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై సహకార సంఘం డైరెక్టర్లు ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మాణం వాయిదా పడింది. సోమవారం జరగాల్సిన ఎన్నికకు తాము అనివార్య కారణాల వల్ల రావడం లేదంటూ జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడుకు మెజారిటీ డైరెక్టర్లు తెలుపగా, అవిశ్వాస ఎన్నికను వాయిదా వేశారు. ఈ నెల 17వ తేదీన అవిశ్వాసంపై బలపరీక్ష జరగాల్సి ఉండగా, సహకార చట్టానికి లోబడి అవిశ్వాస తీర్మాణాన్ని రాష్ట్ర సహకార సంఘ కమిషనర్‌కు అందజేయాల్సి ఉండగా, జిల్లా సహకార అధికారికి అందజేయడంతో అవిశ్వాసాన్ని రద్దు చేశారు. చందుర్తి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఇందులో ఎన్గల్ డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ప్రస్తుతం చందుర్తి సింగల్ విండో చైర్మన్‌గా తిప్పని శ్రీనివాస్ కొనసాగుతున్నారు. సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ ఏడుగురు సభ్యుల మద్ధతుతో చైర్మన్ పగ్గాలు చేపట్టారు. ఇందులో నుంచి సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరో డైరెక్టర్ అంజయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ప్రస్తుత చైర్మన్‌కు డైరెక్టర్ల మద్ధతు తగ్గింది. అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఏడుగురు సభ్యుల మద్ధతు ఉంది. దీంతో చైర్మన్ శ్రీనివాస్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశ పెట్టారు. అధికార పార్టీకి చెందిన ఏడుగురు డైరెక్టర్లతోపాటు టిఆర్ఎస్ పార్టీకి చెందిన డైరెక్టర్లు గుడిసె రమేష్, నగరం శోభ కూడా చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. మొత్తం 12 మంది డైరెక్టర్ల గాను 9 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా చైర్మన్ తిప్పని శ్రీనివాస్‌పై అవిశ్వాస తీర్మాణంలో పాల్గొన్న రామన్నపేట డైరెక్టర్ రమేష్‌ను అధికార పార్టీకి చెందిన నాయకులు అవిశ్వాసంలో పాల్గొనకుండా రహస్య ప్రాంతానికి తరలించారు. దీంతో అవిశ్వాసాన్ని వాయిదా వేశారు. మళ్లీ అవిశ్వాసాన్ని త్వరలో ప్రవేశ పెట్టనున్నట్లు తెలిసింది. అవిశ్వాసాన్ని వాయిదా వేసిన కాపీలను సంఘం డైరెక్టర్లకు సహకార సిబ్బంది సోమవారం ఉదయం అందజేశారు. అవిశ్వాస తీర్మాణం వాయిదా పడటంతో ఉత్కంఠకు తెరవీడింది.

## విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలి

### ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షల సమయంలో కష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడకుండా ఈ మధ్యాహ్న అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తనను భాగం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థి జీవితం తిరిగి రాదని, ఈ సమయాన్ని వృథా చేయకుండా, కళాశాలలో అధ్యాపకులు చెప్పింది శ్రద్ధగా విని, వాటిని పాటించాలని అన్నారు. మనిషి జీవితంలో ఒక చక్కటి మార్గాన్ని ఎన్నుకోవడానికి ఇంటర్మీడియట్ విద్యార్థి వయస్సు ముఖ్యమని అన్నారు. ఈ సమయంలోనే సరైన నిర్ణయం తీసుకుంటే జీవితంలో స్థిరపడతామని అన్నారు. సమాజంలో చాలా మంది సెల్‌ఫోన్‌లో నిమగ్నమై తమ విలువైన కాలాన్ని వృథా చేసుకుంటున్నారని, కానీ మీరు అలా చేయకుండా సమయాన్ని మీ భవిష్యత్ బాగు కోసం మంచిగా చదువుతూ ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులచే కలిసి భోజనం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీతో గెలిచిన జడ్పీటీసీ పదవికి రాజీనామా చేసి మాట్లాడు

### దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచి చూపించాలని డిమాండ్

### మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల ధ్వజం

చిగురుమామిడి, ప్రభాతవార్త



బీఆర్ఎస్ పార్టీ అండతో చిగురుమామిడి మండల జడ్పీటీసీగా గెలిచి, కాంగ్రెస్ పార్టీలోకి చేరిన గీకురు రవీందర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, తిరిగి దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి గెలిచి చూపించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రోజున ఏర్పాటుచేసిన విలేకరుల ప్రత్యేక సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులు సాంబారి కొమురయ్య, రామోజు కృష్ణమాచారి, మంకు శ్రీనివాస్‌రెడ్డి, పెసరి రాజేశంలు మాట్లాడుతూ జడ్పీటీసీ గీకురు రవీందర్, నీ స్వలాభం కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వదిలి, అదే పార్టీ మీద బురదజల్లి పోతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పార్టీలు మారిన నువ్వు మాత్రమే మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నావని, నిజమైన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఒక్కరు కూడా సతీష్‌కుమార్‌ను విమర్శించడం గానీ, అనుచిత వ్యాఖ్యలు గానీ చేయడం లేదని అన్నారు. పార్టీలో ఇరవై ఏళ్ళ పాటు కొనసాగిన నువ్వు, ఎన్నో పదవులు, అవకాశాలు, సౌకర్యాలు పొంది, ఇప్పుడు స్వార్థంతో కాంగ్రెస్ పార్టీలో చేరి, భవిష్యత్‌లో మరో పార్టీలోకి జంప్ కావని గ్యారంటీ ఉన్నదా ? పిమ్మట అప్పుడు కాంగ్రెస్ పార్టీ మీద, నాయకులు మీద అనుచిత వ్యాఖ్యలు చేయవని గ్యారంటీ ఉన్నదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా నోరు అదుపులో ఉంచుకోవాలని, మంచి మనసున్న సతీష్‌కుమార్‌ను విమర్శించే అర్హత, స్థాయి నీకు లేదని, నీ పరిధి దాటి మాట్లాడితే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని జడ్పీటీసీ గీకురు రవీందర్‌ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్‌రెడ్డి, నాయకులు పెనుకుల తిరుపతి, ముక్కెర సదానందం, గీట్ల తిరుపతిరెడ్డి, సన్నీల్ల మల్లేశం, కూనచ్చుల మహేందర్, ఏనుగుల రవీందర్‌రెడ్డి, కిష్టారెడ్డి, రాంబాబు, రవీందర్ పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ, పిజి కాలేజీలో విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

### ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాలలో రోడ్డు సేఫ్టీ మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామగుండం ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు మాట్లాడారు. 2022 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాలలో 1లక్ష 68వేల మంది చనిపోతే అందులో 85శాతం యూత్ ఉన్నారని తెలిపారు. తాగి డ్రైవింగ్ చేయడం, ఓవర్ లోడ్, ఓవర్ టేక్ తదితర కారణాలతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ దత్తు ప్రసాద్, గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లిలో నివాసముండే వి6 రిపోర్టర్ పూదరి వెంకటేష్ తండ్రి పూదరి రాజేశం ఇటీవల మరణించారు. ఈ మేరకు తెలంగాణ రోడ్డు రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు మృతుని కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించి, ఓదారి ్చ, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులున్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో సోమవారం రోజున ప్రభుత్వ పాఠశాలను అడిషనల్ కలెక్టర్ జె.అరుణ శ్రీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదోవతరగతి విద్యార్థులకు,ఉపాధ్యాయులకు తగు సలహాలు,సూచనలు ఇచ్చారు. పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కవిత,ఎంపీడీవో వేణుగోపాలరావు,ఎంపీవో కిరణ్,ప్రధానోపాధ్యాయులు రాగమయి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు లెక్టర్ జె.అరుణశ్రీ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్‌తో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ సిహెచ్.మధుసూదన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలి

### అదనపు కలెక్టర్ పూజారీ గౌతమీ



వేములవాడ, ప్రభాతవార్త.

రాబోయే మహాశివరాత్రి జాతర, సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా అడిషనల్ కలెక్టర్ పూజారి గౌతమీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిసరాలను, భక్తులకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సోమవారం చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమైన ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డీఓ మధుసూదన్, తహశీల్దార్ మహేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆలయ సహాయక కార్య నిర్వహణాధికారి జయకుమారి, ఆలయ ఈఈ రాజేష్, డిఈఈ రఘునందన్, ఏఈ రాంకిషన్ రావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు, ఇతర ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలం,పెద్దారాతుపల్లి గ్రామంలో సోమవారం పంచాయతీ రాజ్ 25 లక్షల నిధులతో ప్రైమరీ వెటర్నటీ సెంటర్,ఎన్‌హెచ్‌ఎం 20 లక్షల నిధులతో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రము,ఎస్‌డిఎఫ్ 5 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంకుస్థాపన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారు. ఎన్నికలలో ప్రజలకు చెప్పిన ఆరు గ్యారెంటీలను ప్రజలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య,జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,ఎంపీడీవో రామ్మోహనచారి,తహసీల్దార్ జావిద్ పాషా,మండల మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్యగౌడ్,పశువుల డాక్టర్ సునీత,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## పటిష్టమైన ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం



### అదనపు కలెక్టర్ కె.లక్ష్మికిరణ్

**కరీంనగర్, ప్రభాతవార్త:**
పటిష్టమైన ప్రజాస్వామ్య స్థాపన కొరకు సమర్థవంతమైన ప్రజాప్రతినిధిని ఎన్నుకోవడానికి వజ్రాయుధం లాంటి ఓటు ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ కె.లక్ష్మికిరణ్ అన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈవిఎం డిమోన్స్ట్రేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ కె.లక్ష్మీకిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే సౌకర్యాలను కల్పించడం మాత్రమే కాదు, ఆ ఓటు హక్కును వినియోగించుకునే ఓటింగ్ యంత్రాలపై కూడా సంపూర్ణ అవగాహనను కల్పిస్తూ, వారిని రాబోయే పార్లమెంట్ ఎన్నికల కొరకు సంసిద్ధులను చేసే దిశగా జిల్లాలో ఎవిఎం, వివిపాట్, కంట్రోల్ యూనిట్‌లతో కూడిన డిమోన్స్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, హుజూరాబాద్, చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గాలలో, కలెక్టరేట్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో మొత్తం 5 డిమోన్స్ట్రేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ మినహా మిగిలిన మూడు నియోజకవర్గాలలో తహసిల్దార్ కార్యాలయాల్లో, కరీంనగర్‌లో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయంతో పాటు కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో అదనంగా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించుకునే యంత్రాల గురుంచి సంపూర్ణ స్పష్టతను, అవగాహన పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కె.మహేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుధాకర్, తహసిల్దార్‌లు, సూపరింటెండెంట్ చరణ్, ఎలక్షన్స్ డిటిలు, ఇతర ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంతో సమస్యలకు సత్వర పరిష్కారం

### ప్రజావాణిలో 207 అర్జీలు.. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 207 మంది నుండి ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 207 ఫిర్యాదులను స్వీకరించగా అందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 23, జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు 7, పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 23, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 9, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 16, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ కార్యాలయానికి 19 ఫిర్యాదులు రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 128 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## త్వరలో మహిళా డిగ్రీ కళాశాల హాస్టల్ నిర్మాణం

### సర్పంచుల పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలి
### పార్లమెంట్ ఎన్నికల్లో 10 ఎంపీ స్థానాలను గెలుచుకుంటాం
### ఎంపీ బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ప్రభాతవార్త:**
కరీంనగర్‌లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక హాస్టల్ నిర్మాణానికి సీఎస్సార్ కింద కేంద్ర నిధులు మంజూరు చేయిస్తానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. సోమవారం ఉదయం కరీంనగర్‌లోని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు విచ్చేసిన బండి సంజయ్ ఎంపీ నిధుల కింద రూ.10లక్షలతో నిర్మించిన సోలార్ పవర్ జనరేషన్ సిస్టమ్‌ను పరిశీలించారు. సోలార్ పవర్ వల్ల మంచి నీళ్లు, కరెంట్ సహా విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం కలుగుతోందన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బండి సంజయ్ మాట్లాడుతూ.. మహిళా కళాశాల విద్యార్థినుల కోసం రూ.10లక్షల ఎంపీ లాడ్స్ నిధులతో సోలార్ పవర్ జనరేషన్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశామని, దీనివల్ల కరెంట్, మంచినీటి ఇబ్బందులు తొలగిస్తాయని అన్నారు. త్వరలో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం కేంద్ర నిధులతో ప్రత్యేక హాస్టల్ నిర్మించేందుకు కృషి చేస్తానని, అంతేగాదు, కరీంనగర్ మహిళా డిగ్రీ కాలేజీని టాప్ కాలేజీగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సర్పంచులు వచ్చే వారం నుండి ఆందోళన చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు చూసినని, సర్పంచుల పోరాటం న్యాయమైనదేనని, మా పార్టీ నాయకత్వంలో మాట్లాడి సర్పంచుల పోరాటానికి మద్దతిస్తానని పేర్కొన్నారు. తెలంగాణలో సర్పంచుల పదవీకాలం వచ్చేనెల 1న ముగియబోతుందని, సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ కూడా రాశానని అన్నారు. నిన్న కేటీఆర్ కొడుకు నాపై అవాకులు, చవాకులు పేలుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్‌కు దమ్ముంటే బీఆర్ఎస్ పాలనలో ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చారో చెప్పాలని, మేం రాబోయే ఎన్నికల్లో మోడీ చేసిన అభివృద్ధి, ఏ గ్రామానికి ఎన్ని నిధులిచ్చారనే వివరాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళాతమని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే రాసి పెట్టుకోండని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 350కిపైగా స్తానాల్లో గెలవడం ఖాయమని, తెలంగాణలో 10కి పైగా స్థానాల్లో విజయం సాధిస్తామని, ఐఎన్డీఐఏ కూటమి కుక్కల చింపిన విస్తరిలా మారిందని, ఎన్డీఏ కూటమిలో చేరే పార్టీలకే భవిష్యత్తు ఉంటుందని, తెలంగాణలోనూ బీజేపీలో చేరే నాయకులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.



## నాట్ ఒలంపియాడ్‌లో పారమిత విద్యార్థికి జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**
నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయెన్స్(నిసా) వారి ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్ ఒలంపియాడ్ లెవెల్-2 పరీక్షలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న హార్దిక్ గోయల్ జాతీయ స్థాయిలో ప్రథమ స్థానం పొందాడని, ప్రిన్సిపాల్ రితేష్ మెహతా తెలిపారు. 6,7,8,9వ తరగతుల నుండి కూడా జాతీయ స్థాయిలో మొదటి పది స్థానాలకు గాను 12 మంది పారమిత విద్యార్థులు ర్యాంకులు సాధించారు. టి.విగ్నేష్, పి.మాన్సీ, జే.సాయి రిషిత్, ఐ.తిలక్, జి.సంతోష్, వి.హర్షిణి, కె.అగస్త్య విస్మృత్, సిహెచ్.వెంకట మోక్షిత్, జి.సహస్ర, ఎం.మనోజ్ రెడ్డి, ఎ.అశ్విత్ రెడ్డి, ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అనుకర్ రావు, రశ్మిత ప్రసూన, వినోదరావు, వియుఎం ప్రసాద్, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్త రాము, గైడ్ టీచర్ కె.అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు అల్ఫోర్స్ విద్యార్థిని ఎంపిక

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**
కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో అల్ఫోర్స్ ఐఐటీ అకాడమికి చెందినటువంటి విద్యార్థిని ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా సోమవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించి, అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అన్నారు. ప్రాథమికంగా విద్యార్థులకు కళాశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని, అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ఈనెల 12, 13వ తేదీన సిద్దిపేట జిల్లా కొండపాకలో నిర్వహించినటువంటి ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కళాశాలకు చెందినటువంటి డి.శ్రీగౌరీ పూజిత ప్రథమ సంవత్సరం అసమాన ప్రతిభను కనబర్చడమే కాకుండా ఈనెలలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లో నిర్వహింపబడే జాతీయ స్థాయి పోటీలకు కూడా అర్హత సాధించడం చాలా అభినందనీయమని తెలుపుతూ జాతీయ స్థాయిలో విజయ ఢంకా మోగించాలని ఆకాంక్షించారు. విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు అర్హత పత్రాన్ని అందజేసి భవిష్యత్‌లో జరిగే మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




# సర్పంచుల పదవీకాలం పొడిగిస్తారో.. ఎన్నికలు నిర్వహిస్తారో తేల్చండి

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచుల పదవీకాలం ఈనెల 31న ముగియనుండడంతో పదవికాలం పొడిగిస్తారా.. ఎన్నికలు నిర్వహిస్తారో.. తేల్చుకోవాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన మండల ప్రజా పరిషత్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు వారి సమస్యలను వెల్లువెత్తినారు. సర్పంచులు తమ పదవి కాలంలో చేపట్టినటువంటి పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని, కానీ అట్టి అభివృద్ధి పనుల బిల్లులు ఇప్పటి వరకు తమ బిల్లులు రాలేదని, వెంటనే బిల్లులు చెల్లింపునకు సహకరించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి కోరారు. వ్యవసాయ శాఖ, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, మిషన్ భగీరథ, నీటి పారుదల, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, ఐసిడిఎస్, గ్రామీణ పేదరిక నిర్మూలన, గ్రామీణ అభివృద్ధి, రోడ్డు, సాంఘీక, సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, రోడ్డు రవాణా, నిత్యవసర సరుకుల కంపెనీ, వివిధ శాఖల అధికారులు, వారి వారి నివేదికలను ఈ సమావేశంలో సమర్పించారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ మొన్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సర్పంచుల పదవీకాలం పొడిగించాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ళకు గురికావద్దని, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు అందరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించే సమయానికి సమస్యలన్నింటిని పిన్ చేసి తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతులు ఇబ్బంది పడకుండా చివరి ఆయకట్టు వరకు నీళ్ళు అందేలా అధికారులు దృష్టి సారించాలని అన్నారు. రైతులకు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. సర్పంచుల పదవికాలం ముగియకముందే గ్రామ కార్యాలయాలను ప్రారంభించాలని, ఇంచార్జీ మంత్రి నిర్ణయం తీసుకుని వెంటనే వాటి ప్రారంభోత్సవానికి అంగీకరిస్తే బాగుంటుందని అన్నారు. ఈనెల 31న సర్పంచుల పదవీకాలం ముగిస్తుందని, గ్రామపంచాయతీలో భవనాలు ప్రారంభోత్సవానికి మంత్రి సహకరిస్తే సర్పంచుల కల కూడా నెరవేరుతుందని అన్నారు. 200 యూనిట్లలోపు కరెంటు వాడుకుంటున్న ఎవరైనా సరే బిల్లు కట్టకుండా ఉండాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు మంత్రి కూడా బిల్లు కట్టవద్దని చెప్పిన వీడియో కూడా ఉందని, ఎవరైనా విద్యుత్ విభాగం అధికారులు ఇబ్బందులకు గురిచేస్తే ఆ వీడియో చూపించాలని అన్నారు. వినకపోతే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. విద్యుత్ బిల్లుల విషయంలో కూడా అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టకూడదని విజ్ఞప్తి చేశారు. అలాగే సర్పంచుల పదవీకాలం ముగియడంతో వారిని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో ఎంపిపి ఇనుముల్ల రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణ లక్ష్మణ రావు, మండల తహసిల్దార్ మాధవి, ఎంపిడివో బాబు, ఎంపివో విమల, మండల విద్యాధికారి రామ్ కిషన్ రాజు, వివిధ విభాగాల అధికారులు, పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## 57 ఎస్సి ఉపకులాలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**- రాష్ట్ర కార్యదర్శి వేణు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 57 ఎస్సి ఉప కులాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర ఎస్సి ఉప కులాల పొరాటసమితి కార్యదర్శి సిరిపాటి వేణు డిమాండ్ చేసారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సి ఉప కులాలు 22లక్షల జనాభాపై ఉందని, తమకు ప్రభుత్వం పలు విధాలుగా రాయితీ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లలో ఎస్సి కులాలకు 40శాతం కేటాయించాలని వేణు విజ్ఞప్తి చేసారు. గతంలో అమలు చేసిన దళిబంధు పథకంలో ఎస్సి ఉప కులాలకు ప్రత్యేక కోటా కేటాయించి, అందులోను 40శాతం అందించాలన్నారు. రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లో ఎస్సి ఉప కులాల సంఘానికి ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం, భవనానికి నిర్మాణానికి నిధులు కేటాయించాలని వేణు కోరారు. సిఎం రేవంత్‌రెడ్డిని రాష్ట్ర సంఘం పక్షాన త్వరలో కలిసి, ఉప కులాల సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు.

## బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి.. జమ్మికుంట తహశీల్దార్ రజని



**జమ్మికుంట, ప్రభాత వార్త:** బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని జమ్మికుంట తహశీల్దార్ రజని అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా సంక్షేమ శాఖ సమగ్ర బాలల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో హుజురాబాద్ సిడిపివో భాగ్యలక్ష్మి అధ్యక్షతన జమ్మికుంట ఎంపిడివో కార్యాలయంలో మండల బాలల పరిరక్షణ కమిటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట తహశీల్దార్ రజని మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమీటీల ఏర్పాటు, విధి విధానాలు, బాలల హక్కుల పరిరక్షణ బాలల చట్టాల గురించి బాల కార్మిక, బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు నిర్మూలన, విద్యాహక్కు చట్టం, వివిధ చట్టాల పైన అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం అందరూ సహకరించాలని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు సంబంధించి ఏదైనా సమస్య దృష్టికి వస్తే కమిటి దృష్టికి గాని పోలీస్ వారి 100 కు కానీ చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఉచిత నెంబర్ కు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఎంపిడివో కల్పన, సిడిపివో భాగ్యలక్ష్మి, ఎస్ఐ రాజేష్, ఎంఈవో శ్రీనివాస్, బాలల పరిరక్షణ అధికారి రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సూపర్‌వైజర్ దూడం కుమారస్వామి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శిరీష, పద్మ, ఏపిఎం శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ క్యూసియా, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కేస్ వర్కర్ సాయి కిరణ్, పూజారులు, పాస్టర్లు, అంగన్‌వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

**- జెడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 31తో సర్పంచుల పదవికాలం ముగుస్తున్నదని, గ్రామాలలో సర్పంచులు చేసిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం చెల్లించవల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ జెడిఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి సోమవారం హుజురాబాద్‌లో విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వాసు వడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచుల పదవికాలం రేపటితో ముగుస్తున్నదని, అప్పులు చేసి సర ్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం పనులు చేసారని, తీసుకువచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక అష్టకష్టాలు పడుతున్నారని, ప్రభుత్వం గ్రామాలలో ప్రజల మన్నలను పొందాలంటే ఆ గ్రామ పంచాయితీలో జరిగిన అభివృద్ధి పనులకు తక్షణమే ఇవ్వవల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని వాసు డిమాండ్ చేసారు. ఇప్పటికే రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులతో కూరుకుపోయిన చాలా మంది సర్పంచులు మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడారని వాసు వడ్లూరి ఆవేదన వ్యక్తం చేసారు. గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్య వైఖరిని ప్రస్తుత ప్రభుత్వం విడనాడి సర్పంచులకు అండగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని వాసు కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎర్ర కుమార్, సీనియర్ నాయకులు కల్లెపల్లి జంపయ్య, సంద్యేల వెంకన్న, మారుముల్ల కిరణ్, పెండ్యాల మహేందర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీసీ బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలోని బిసి బాయ్స్ హాస్టల్ విద్యార్థులకు అసిస్టెంట్ బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. సోమవారం బిసి హాస్టల్ కమలాపూర్ హాస్టల్‌లో ఉండి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన దుస్తులను బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ హన్మకొండ సిహెచ్ రవీందర్ రెడ్డి, బిసి హాస్టల్ వార్డెన్ శంకరయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా సిహెచ్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న సందర్భంగా విద్యార్థులు పరీక్షలను దృష్టిలో పెట్టుకుని చదువుకోవాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకురావాలని, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిసి డెవలప్‌మెంట్ ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి, వార్డెన్ శంకరయ్య, హాస్టల్ సిబ్బంది అరుణ్, రాజమౌళి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పాత్రికేయునికి యుఫ్ టివి అధినేత ఆర్థిక సహాయం



**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండల కేంద్రానికి చెందిన ఓ దిన పత్రిక పాత్రికేయుడు పత్తి కొండాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఇటీవల పరామర్శించి అండగా ఉంటానని ఇచ్చిన హామీ మేరకు ఆయన అనుచర బృందానికి 10వేలు పంపించి అందించాలని ఆదేశించగా సోమవారం పాత్రికేయ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్, కో ఆప్షన్ మెంబర్ హామీద్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కేశవపూర్‌లో శ్రీ సమ్మక్క - సారలమ్మ జాతర ఏర్పాట్లను జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు పరిశీలించారు. సమ్మక్క - సారలమ్మ జాతర పురస్కరించుకుని జాతరకు వచ్చే భక్తులకు దర్శనం చేసుకుని దానికి గల ఏర్పాట్లను అమ్మవార్లకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించా రు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేష్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ బోళ్ళ సదానందం తదితరు లు పాల్గొన్నారు.



# అవినీతి అధికారులు సమాచారం అందించాలి

**- ఎసిబి డీఎస్పీ వివి.రమణమూర్తి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన, లంచం ఇవ్వందే చేయమని ఇబ్బంది పెట్టే వారి సమాచారం తమకు తెలపాలని అవినీతి నిరోధక శాఖ డీఎస్పీ వివి రమణమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదాయానికి మంచిన ఆస్తులు కలిగిన వారి పేర్లు నేరుగామ తమ దృష్టికి తీసుకు రావాలని, సమాచారం అందించిన వారి వివరాలు, పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని తెలిపారు. ఏ అధికారి అయినా లంచం ఇవ్వందే పని చేయమని ఇబ్బంది పెడితే వెంటనే తమకు తెలియజేయాలని, సదరు అధికారులను ట్రాప్ చేసి కేసు నమోదు చేస్తామని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఎక ¿డ అవినీతి జరిగిన అవినీతి నిరోధక శాఖ డెస్పీ వివి.రమణ మూర్తి 9154388954, ఇన్స్పెక్టర్ రాము 9154388956, ఇన్స్పెక్టర్ తిరుపతి 9154388955, ఇన్స్పెక్టర్ రవీందర్ 9154388957లను సంప్రదించాలని ఎసిబి డీఎస్పీ వివి రమణ మూర్తి ఆ ప్రకటనలో

# పెద్దపల్లి వార్త

## క్రీడాదుస్తులను అందజేసిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియా 2022-23 డబ్ల్యూపిఎస్ అండ్ జిఎ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల క్రీడలకు సంబంధించి క్రీడా దుస్తులను సోమవారం ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ జిఎం ఛాంబర్‌లో విడుదల చేసి, క్రీడాకారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ ఎం.నరేందర్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, క్రీడాకారులు తదితరులున్నారు.

## స్పందన విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీ స్పందన మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు సోమవారం పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో స్థానిక సానా వ్యవసాయ క్షేత్రాన్ని పర్యటించారు. అక్కడ జరుగుతున్న వ్యవసాయ నాట్లు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. వరి పంట నాట్లను ఎలా వేస్తారో కలుపును ఎలా తీస్తారో రైతులను అడిగి తెలుసుకున్నారు. కాసేపు విద్యార్థినీ, విద్యార్థులు నాట్లను వేసి సరదా చేశారు. వివిధ రకాల కూరగాయలపైన కూడా ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులకు వివరించారు. సేంద్రీయ ఎరువుల ద్వారా ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సానా రామకృష్ణా రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, సైన్స్ టీచర్స్ అమల, మాధవి, అనూష, పిఈటిలు వర్షిణి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం




**మల్యాల, ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వెల్మ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వన్ క్రికెట్ లీగ్ ను సోమవారం ముత్యంపేట పరిధిలోని కొండగట్టు మైదానం వద్ద మల్యాల ఎస్ఐ తీగల అశోక్ ప్రారంభించారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి రోజు నాలుగు జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో వన్ హస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ త్రినాథ్, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి, సీనియర్ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, లంబాడిపల్లి సర్పంచ్ కట్కూరి తిరుపతి, మాజీ ఉప సర్పంచ్ ముత్యాల నరసింహా రెడ్డి, కటకం వినయ్, తాళ్ళ హరినాథ్, దూడం రామాంజనేయులు, కంచర్ల లక్ష్మణచారి పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల పాఠశాల ఆవరణకు చేరుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఎవరు ఎవరు ఏఏ స్థాయిలో స్థిరపడ్డారో తెలుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట పాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు టంగుటూరి రాజయ్య, అప్పుడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విగ్రహాలు, ధ్వజ స్థంబం కోసం బయానాగా రూ.1,00,116 విరాళం



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త:** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో విగ్రహాలు, ధ్వజ స్థంబం కోసం ఇటీవల సమావేశాన్ని నిర్వహించి, దాత కావాలని కోరారు. దీంతో గ్రామానికి చెందిన బొమ్మనవేని పద్మ శ్రీనివాస్ (మాలేగావ్) విగ్రహాలకై 3,36,116 రూపాయల విరాళం అందిస్తానని తెలిపారు. ఇందులో భాగంగా విగ్రహాల కోసం బయానాగా 1,00,116 రూపాయలను ఆలయ కమిటీ వారికి సోమవారం అందించారు. కార్యక్రమంలో బొమ్మనవేని శ్రీనివాస్, సర్పంచ్ కొండాపురం బాల్ రెడ్డి, ముత్యాల బాల్ రెడ్డి, అల్లాడి ప్రేమ్ కుమార్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, వంగాల రవీందర్, బొమ్మనవేని కృష్ణ ఉన్నారు. ఈ సందర్భంగా దాత బొమ్మనవేని పద్మ శ్రీనివాస్‌లకు ఆలయ కమిటీ వారు కృతజ్ఞతలు తెలిపారు.

## బోర్‌వెల్, మినీ వాటర్ ట్యాంక్‌కు భూమి పూజ చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం చిన్నలింగాపూర్ గ్రామంలో ఎంపిటిసి నిధుల నుంచి బోర్ మోటార్, మినీ వాటర్ ట్యాంక్ మంజూరు కాగా, బోర్‌వెల్, మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం దగ్గర బోరును, సముద్రాల సైదయ్య ఇంటి దగ్గర మినీ వాటర్ ట్యాంక్‌ను కేటాయించిన ఎంపిటిసి రాముకు ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరినేని రాము, జడ్పిటిసి పుర్మని మంజూల లింగరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు టోనీ, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు వైద్య శివ ప్రసాద్, మునిగల రాజు, గుగ్గిళ్ల శ్రీకాంత్, పరుశ రాములు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, మందాటి తిరుపతి, భరత్, జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సిమ్ టార్స్‌లో శిక్షణ తరగతులు ప్రారంభం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి కంపెనీ స్థాయిలో ఎంపిక చేసిన 24 మంది సర్వేయర్లకు స్థానిక సిమ్ టార్స్‌లో ఆటో కాడ్ సివిల్ 3డి సాఫ్ట్‌వేర్ టెక్నాలజీపైన నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు ప్రారంభం సోమవారం అయ్యాయి. ముఖ్య అతిథిగా జిఎం రక్షణ కార్పొరేట్ గురవయ్య, విశిష్ట అతిథులుగా సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ, జిఎం రక్షణ ఆర్జీ రీజియన్ ఎస్.సాంబయ్య, జిఎం సర్వే కార్పొరేట్ పికె.రవి హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు వారాపాల పాటు సర్వేయర్లకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిజిఎం సిమ్టార్స్ ఎకెకె శర్మ, డిజిఎం నిమ్ ఎస్డీ హుస్సైనీ, దినకర్ ఫ్యాకల్టీ, చైతన్య టెక్నాలజీస్, అన్ని ఏరియాల నుంచి సర్వేయర్లు పాల్గొన్నారు.

## కంప్యూటర్ శిక్షణ తరగతులను పరిశీలించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ఆర్జీ 2 ఏరియా వారి ఆధ్వర్యంలో సెక్టార్ 3 సింగరేణి హైస్కూల్‌లో నిర్వహిస్తున్న కంప్యూటర్ శిక్షణ తరగతులను జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ సోమవారం పరిశీలించారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిఎం వెంట ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్, హెడ్ మాస్టర్ సుందర్, సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి తదితరులున్నారు.

## డంప్ మ్యాన్, ట్రిప్ మ్యాన్ రాత పరీక్ష నిర్వహణ

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సెకార్ట్ 3 సింగరేణి పాఠశాలలో ఓసిపి 3లో పని చేస్తున్న సర్ఫేస్ జనరల్ మజ్దూర్ ఇంటర్నల్ ఉద్యోగులకు గ్రేడ్ 3 పోస్ట్ డంప్ మ్యాన్, ట్రిప్ మ్యాన్ రాత పరీక్షలను సోమవారం నిర్వహించారు. ఈ రాత పరీక్షను ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ప్రశ్న పత్రాల సీల్ ఓపెన్ చేసి, పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. మొత్తం 3 ఖాళీలకు గాను 107 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, 93 మంది రాత పరీక్షకు హాజరయ్యారు. ఈ పరీక్షా పారదర్శకంగా నిర్వహించి, పరీక్ష నిర్వహించిన రోజునే సాయంత్రం ఆర్జీ 2 జిఎం కార్యాలయంలో ఫలితాలను నోటీస్ బోర్డుపై తెలిపారు. ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిపిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డివైపిఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సురేందర్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, హెడ్ మాస్టర్ సుందర్ తదితరులున్నారు.



చొప్పదండి వార్త

# సత్తు మల్లేశంను పరామర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**చొప్పదండి ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొలమికుంట గ్రామానికి చెందిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేశం తండ్రి గత కొద్ది రోజుల క్రిందట మృతి చెందడంతో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అయనను పరామర్శించారు. అయనను ఒదార్చి మనోధైర్యంగా ఉండాలని అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ,టిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మండలశాఖ అద్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, గంగయ్య గౌడ్, నాయకులు మునిగాల చందుగౌడ్, సుధాకర్ గౌడ్, ముద్దసాని రంగయ్య, సత్తు శ్రీనివాస్, బొందిగౌడ్, ఆకుల సురేష్, నిజానపురం చందు, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ ప్రచారంలో కనుమల్ల రాజశేఖర్‌కు గుర్తింపు

**చొప్పదండి ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల ముందు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చెపట్టగా ప్రచారంలో కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ అదిష్టానం గుర్తింపునిచ్చి ప్రశాంస పత్రాలను అందజేయగా చొప్పదండి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల రాజశేఖర్‌కు సముచిత గుర్తింపు లబించింది. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులుశివసేనా రెడ్డి ప్రచారంలో ప్రథమ స్థానాన్ని గుర్తించి ప్రశాంస పత్రాన్ని అందజేస్తూ సన్మానించారు. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం తన నివాసంలో రాజశేఖర్‌కు ప్రశాంస పత్రం అందజేసి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందుగౌడ్, తోడేటి విద్యాసాగర్, బండారి అఖిల్ గౌడ్, గుండేటి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులు




**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** మండలంలోని ఎల్ యం డీ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మండల స్థాయి స్పెల్ విజార్డ్స్,డ్రామా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్ యం డీ విద్యార్థులు డ్రామా పోటీల్లో ప్రతిభ చాటీ కె.అక్షయ,నేహాఅంజిమ్,యన్. గిరిధర్ ప్రథమ స్థానం సాదించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా పాఠశాల ఇన్ చార్జ్ హెడ్మాస్టార్ వెల్ముల జయపాల్ రెడ్డి తెలిపారు,స్పెల్ విజార్డులో కేజిబివి విద్యార్థులు సిహె.చ్ నక్షత్ర ప్రథమ. జి. వైష్ణవి ద్వీతీయ,బి.విఘ్నేష్,జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల రేణికుంటా, యం డీ రేహాన్,నుస్తూలాపూర్, బి.తేజస్విని మల్లాపూర్ ద్వీతీయ,డ్రామా లోకేజిబివి విద్యార్థులు యం. రమ్యకృష్ణ, జి.నవీన,యం.రమాదేవి,జి వైష్ణవి గెలుపొందారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులతో పాటుగా కేజిబివి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఆర్ భాస్కర్ రెడ్డి,ఎస్టీ ఘనీ,తిరుపతి వివిద పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు సీఆర్‌పి నరోత్తమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాయిదాపడ్డ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సోమవారం ప్రారంభోత్సవం చేయడానికి రంగం సిద్ధం కాగా శిలాఫలకంలో ప్రోటోకాల్ పాటించలేదనే కారణంగా వాయిదా వేశారు. గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంభోత్సవంతో పాటు వైకుంఠదామం ప్రారంభోత్సవం చేయడానికి రంగం సిద్ధం చేసుకుని శిలాఫలకాలు పెట్టగా శిలాఫలకాలలో ప్రోటోకాల్ పాటించలేదని, వాయిదా వేయాలని అధికారులు సూచించడంతో వాయిదా వేసినట్లు గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకాలు తయారు చేయించిన తర్వాత నూతన భవనాలకు ప్రారంభం చేసుకుంటామని ఆయన తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.






# సమస్యలు పరిష్కారించాలని ప్రభుత్వ విప్‌కు వినతిపత్రం

**పెగడపల్లి - ప్రభాతవార్త:** పెగడపల్లి మండలంలోని ఏడూమోటపల్లి గ్రామంలో ఉన్న పలు సమస్యలను పరిష్కారించాలని సోమవారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు ఏడూమోటలపల్లి సర్పంచ్ ఇస్లావత్ రవినాయక్ వినతి పత్రం సమర్పించారు. ఏడూమోటపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి లోలెవల్ కల్వర్టుపై బ్రిడ్జి నిర్మించాలని, మత్తడి వద్ద మిగిలిపోయిన బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్ రవినాయక్ విప్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై స్పంధించిన విప్ వాటిని పరిశీలించి నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, తోట మల్లేశం, కొమురయ్య, కుంచె రాజేంధర్ తదితరులు ఉన్నారు.



## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం

# అధ్యక్షునిగా పిట్టల వెంకటేష్



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అద్యక్షునిగా చొప్పదండికి చెందిన పిట్టల వెంకటేష్ అద్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాక్షులుగా చీకట్ల వీరయ్య, ప్రధాన కార్యదర్శిగా పిట్టల రాజ్‌కుమార్, డైరెక్టర్లుగా నూనెచందు, పిట్టల నర్సయ్య, పిట్టల అంజయ్య, పిల్ల కనకయ్య, గనవేని రాము, చిల్ల సంతోష్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అద్యక్షులు పిట్టల వెంకటేష్ మాట్లాడుతూ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం నియమనిబంధనలకు లోబడి సంఘ అభివృద్ధికి అందరి సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈసందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌కు సర్పంచ్ వినతి



**రామడుగు ప్రభాతవార్త:** మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో గత సర్వేనెం. 792/ఎ లో గల 2.13 గుంటల భూమిని కొందరు అక్రమార్కులు కబ్జా చేశారని గ్రామ సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకట్‌రాంరెడ్డి సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి లో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి ప్రజలకు చెందాల్సిన భూమి కోసం పోరాడితే అధికార పార్టీ నేతలు సహకరించలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని గ్రామానికి చెందిన భూమిని రక్షించి ప్రజలకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు.

# పలువురికి మాజీ ఎమ్మెల్యే సుంకె పరామర్శ

**రామడుగు ప్రభాతవార్త:** మండలంలోని దత్తోజిపేట గ్రామానికి చెందిన గంట్ల చెన్నకేశవరెడ్డి లండన్‌లో గుండెపోటుతో మృతిచెందారు. అలాగే మాజీ సర్పంచ్ గంట్ల మాధవరెడ్డి తండ్రి ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు గంట్ల జితేందర్ రెడ్డి, గంట్ల వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దశల వారీగా అభివృద్ధికి కృషి చేస్తా

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ – మారుపాక గ్రామంలో పల్లె దవాఖాన ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త.**

దశల వారీగా అభివృద్ధి కోసం కృషి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలో నూతన పల్లె దవాఖానతోపాటు సిసి రోడ్లకు భూమి పూజను జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పల్లె దవాఖానాల ద్వారా పేద ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజలకు అనారోగ్య సమస్యలు ఉంటే దూర ప్రాంతాలకు వెళ్లకుండా అందుబాటులోనే పల్లెల ద్వారా చికిత్స జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమంను ఒకవైపు అభివృద్ధిని మరోవైపు కొనసాగిస్తుందని అన్నారు. అభివృద్ధి అనేది కొనసాగిస్తూ మన ప్రాంతాన్ని రంగంలో అగ్రగామిగా ఉండటానికి కృషి చేస్తామని అన్నారు. బ్రిడ్జీ నిర్మాణాలతోపాటు రైతులకు ఉపయోగపడే వరి కల్లాలని త్వరలో నిర్మించుకుంటామని అన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా చేస్తామని అన్నారు. అందులో భాగంగా గెలిచిన రెండు రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి 10లక్షలకు పెంపు వంటి పనులు



జరిగాయని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలని రవాణా శాఖ మంత్రిని కోరగా, 9 బస్సులను మంజూరు చేశారని అన ఆనరు. త్వరలోనే మిగతా హామీలను కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక కృషితోనే రోడ్డుకు మరమ్మత్తులు

## – ప్రభుత్వ విప్‌కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

**వేములవాడ, ప్రభాతవార్త.**



మొన్న జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని తుర్కాశినగర్ గ్రామానికి వెళ్లిన కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు అక్కడి స్థానికులు ఫాజుల్ నగర్–తుర్కాశినగర్ రోడ్డు కష్టాలను వివరించారు. దీనిపై స్పందించిన ఆది శ్రీనివాస్ తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని అప్పుడు అక్కడి స్థానికులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు సోమవారం ఫాజుల్ నగర్ నుంచి తుర్కాశి నగర్ వరకు ఉన్న 3 కిలోమీటర్ల రోడ్డుపై మట్టి పోస్తూ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. త్వరలోనే తారు రోడ్డు వేసేందుకు శ్రీకారం చుట్టారు. దీంతో తుర్కాశి నగర్ వాసుల రవాణా కష్టాలు తీరనున్నాయి. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీ మేరకు రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తులు చేపట్టడంతో ఎన్నో ఏళ్లుగా తాము ఎదుర్కొంటున్న రవాణా కష్టాలు ఇక తీరనున్నాయని, తమ ఇబ్బందులను గుర్తించి, రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వచ్చే నెలలో సమ్మక్క సారక్క జాతర ఉన్న నేపథ్యంలో వేములవాడ రాజన్న ఆలయానికి భక్తుల తాకిడి రెట్టింపయ్యింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకొని, క్యూలైన్‌ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల వాహనాలతో పార్కింగ్ ప్రదేశం నిండిపోయింది. స్వామివారి దర్శనానికి దాదాపు రెండు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



# పార్లమెంట్ ఎన్నికలలోపు కులగణన ప్రకటన చేయాలి

**నల్లగొండ అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**

పార్లమెంట్ సమావేశంలో బిసి బిల్లుపెట్టాలని జనగణలో కులగణన చేయాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్‌లు పెట్టాలని కేంద్ర బడ్జెట్‌లో బిసి అభివృద్ధికి 2లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5,6 తేదీలలో ఛలో ఢిల్లీ కార్యక్రమం ఏర్పాటు చేసి పార్లమెంట్ వద్ద వేలాదిమంది భారీ ఎత్తున ధర్నా చేస్తున్నట్లు బిసి యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మినారాయణ తెలిపారు. సోమవారం పట్టణంలోని గడియారం సెంటర్‌లో పూలే విగ్రహం వద్ద ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల నుంచి వేలాది మంది బిసికార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు గుండు వెంకటేశ్వర్లు, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్, యువజనసంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్నకుమార్, నాగుల వేణు యాదవ్, బిసి మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి పద్మ, ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్, జిల్లా మహిళా కార్యదర్శి కంభంపాటి దుర్గ, దుడుకు తిరుపతయ్య, పగిళ్ళ కృష్ణ, యువజన సంఘం ఉపాధ్యక్షులు వల్లకీర్తి శ్రీనివాస్, సదాశివ, రుదిగామ స్వామి, గంజి రాజేందర్, గంజి రంగనాయకులు,ఖమ్మంపాటి కనకయ్య, మునాస నాగరాజు, తాడిమనీల్ కుమార్, అంబటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో నేటి నుంచి త్యాగరాజ ఉత్సవాలు ప్రారంభం

**వేములవాడ, ప్రభాతవార్త.**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో త్యాగరాజస్వామి 71వ ఆరాధన ఉత్సవాలు నేటి నుంచి ఐదు రోజుల పాటు కొనసాగనున్నాయి. ఉదయం 7గంటలకు స్వస్తి పుణ్య వచనంతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఈ ఉత్సవాలలో సుప్రసిద్ధ కళాకారులతో శాస్త్రీయ, సంగీత, జంత్రవాద్య, సోలో, హరికథ, నృత్య, నాటక, ఉపన్యాస, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# ఈనెల 31న స్టాఫ్‌నర్సులకు నియామక పత్రాలు

## డిఎంహెచ్ఓ అనిమల్ల కొండల్‌రావు

**నల్లగొండ అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో 7వేల నర్స్ స్టాఫ్ నర్సులకు పరీక్షల మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించగా వారిలో నల్లగొండ జిల్లా నుంచి 269 మందికి ఎంపికయ్యారు. అదేవిధంగా జిల్లాలో కొంతమందికి ప్రభుత్వం ఉద్యోగం నియామక ఉత్తర్వులను నేరుగా అభ్యర్థులకు అందించేందుకు అధికారులు సమాచారం అందించారు. జిల్లాలో ఎంపికైన స్టాఫ్ నర్సులను హైద్రాబాద్‌కు బస్సుల్లో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు డిఎంహెచ్ఓ అనిమల్ల కొండల్‌రావు తెలిపారు. సోమవారం జిల్లాలో ఎంపికైన స్టాఫ్ నర్సులకు డిఎంహెచ్ఓ కార్యాలయంలో సర్టిఫికేట్‌లను పరిశీలించి ఐడెంటికార్డులను తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న హైద్రాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే దీనికి సంబంధించి ఆఫీసర్లు సన్నద్ధం అవుతున్నట్లు తెలిసింది. జిల్లా నుండి ఆరు బస్సులను ఎంపికైనస్టాఫ్ నర్సులను హైద్రాబాద్‌కు తీసుకెళ్తామని తెలిపారు. ఈనెల 31వ తేది ఉదయం 9 గంటల లోపు అభ్యర్థులందరూ కార్యాలయానికి చేరుకోవాలన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**నల్లగొండ అర్బన్, జనవరి 29, ప్రభాతవార్త:**



ఆయా వ్యక్తులు, సంస్థలు, ఆసుపత్రులు ప్రజా ఉపయోగార్థం ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సంకల్ప సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ నాదేండ్ల చంద్రమౌళి తెలిపారు. సోమవారం నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లో గల సంకల్ప సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత చెవి,ముక్కు, గొంతు, ఎండోస్కోపి క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ ఉచిత క్యాంపుకు జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చి ఉచిత క్యాంప్‌లో పాల్గొన్నారు. ఉచిత క్యాంప్‌కు విశేష స్పందన వచ్చింది. ఈనెల 30వ తేదిన కూడా క్యాంపు కొనసాగుతుందని, ప్రజల అధిక సంఖ్యలో వచ్చి క్యాంప్‌ను సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ బి. వెంకటేశం, డాక్టర్ ఆర్.శరవనన్, డాక్టర్ కరిముల్లా,డాక్టర్ దిలీప్ కుమార్, డాక్టర్ సాయికుమార్‌రెడ్డి, డాక్టర్ రవితేజ, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యంలో కవుల పాత్ర చాల కీలకం

**ఉదయ సాహితీ రంగంలో కవులను తీర్చిదిద్దటం అభినందనీయం**

**- డాక్టర్ ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి**

మంథని - ప్రభాతవార్త

సామాజిక చైతన్యంలో కవులు తమ పాత్రను చాలా కీలకంగా పోషిస్తున్నారని ఉదయ సాహితీ రంగం ద్వార అనేక మంది కవులను తీర్చిదిద్దటం ఎంతో అభినందనీయమని సినారే పురస్కార కమిటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర ఎడవెల్లి విజయేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేం ద్రంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఉదయ సాహితీ అవిర్భావ రాష్ట్ర కవితా పోటీల విజేతలకు బహుమతులు అందించటానికి ఆయన ముఖ్యఅథితిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎర్రం రాజిరెడ్డి అద్యక్షతన ఏర్పడిన నూతన కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయ సాహితీ రంగం ద్వార నూతనంగా అనేక మంది కవులును తీర్చిదిద్దిన ఘనత సాధించటం పట్ల ఆయన ఉదయ సాహితీ రంగంను అభినందించారు. కవులు తమ స్పందనతో ప్రకటించే భావనలు సమాజానికి ఎంతో ప్రేరణ దాయకమన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సంస్థ సలమాదారుడు దాస్యం సేనాదిపతి మాట్లాడుతూ ఉదయ సాహితీ సంస్థ అనేక సాహితీ ప్రక్రియల్లో కార్యక్రమాలు నిర్వహిస్తుండటం ఎంతో అభినందనీయమన్నారు. కవులు కవితా ్వని కవిత్వంలా రాయాలన్నారు.




ఈ సందర్బంగా ఉదయ సాహితీ రాష్ట్ర అద్యక్షుడు దాస్యం లక్ష్మయ్య తమ సంస్థను వివిధ జిల్లాలకు విస్తరిస్తూ కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్బంగా రాష్ట్ర స్థాయి కవితా పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులతో పాటు శాలువా కప్పి సన్మానించారు. ఉదయ సాహితీ అధ్యక్షుడు ఎర్రం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మేజర్ రేళ్ల సంజీవ్,గౌరవ అధ్యక్షుడు నంది శ్రీనివాస్, గుండు రమణయ్య, వెగ్గలం ఉషశ్రీ, కొమురోజు మాధవి, ఎస్.నాగినేని, విజయలక్ష్మి శ్రీనివాస్ చిందం సునిత, డాక్టర్ తిర్మలారెడ్డి, విజయపాల్‌రెడ్డి, నగునూరి రాజన్న ఝాన్సీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ అవరణలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు

**జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

మంథని - ప్రభాతవార్త

రాష్ట్ర అసెంబ్లీ ఆవరణలో మహత్మా జ్యోతిబాఫూలే చదువుల తల్లి సావిత్రిబాఫూలే వి గ్రహాలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ కవిత చేస్తున్న విజ్ఞప్తులు తాను పూర్తిగా మద్దతు తెలుపుతున్నానని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మదు అన్నారు. సోమవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ అవరణతో ఫూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అసెంబ్లీ స్పీకర్‌ను కవిత కోరుతుండటంతో మంథని నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తల పక్షాన తాము సంపూర్ణమద్దతు తెలుపుతున్నామని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు మహనీయుల చరిత్రను ప్రజలకు తెలియనియలేదన్నారు. అసెంబ్లీలో పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాల్సిన భాద్యత కాంగ్రెస్ ప్రభుత్వంపైన ఉందన్నారు. ఈవిషయంపైన నియోజకవర ంలోని బిఆర్ఎస్‌నాయకులు ఎమ్మెల్సీ కవిత ఆలోచనలను బలపరుస్తూ సంతకాలు



సేకరించి అసెంబ్లీ స్పీకర్‌కు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌన్సిలర్ కాయితి సమ్మయ్య, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, నక్క శంకర్, వేల్పుల గట్టయ్య,గొబ్బూరి వంశీరాజ్, కొట్టే రమేష్, ఆసిఫ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# ఎంపీ ఎన్నికల్లో పెర్క శ్యాంకు మద్ధతుగా ఉంటాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ నాయకులు, టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంను స్థానిక వైట్‌హౌస్‌లో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా సమావేశం అయ్యారు. సుదీర్ఘ చర్చ అనంతరం రానున్న ఎంపీ ఎన్నికల్లో టిపిసిసి కార్యదర్శి పెర్క శ్యాంకు పూర్తి మద్ధతు ఉంటుందని తెలియజేశారు. విద్యావంతుడు, స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే పెర్క శ్యాం ప్రజలకు సేవ చేసే అవకాశం పార్టీ కల్పించాలని, దానికి అవసరం అయిన ప్రతి సందర్భాలలో తమ మద్ధతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గర్రెపల్లి రాజేశం, కార్య నిర్వహణ అధ్యక్షులు ఎస్‌కె.ముస్తాఫా, జిల్లా కోశాధికారి మంద భాస్కర్ యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి చిప్పకుర్తి శంకర్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొమ్మెన వెంకన్న, మంథని డివిజన్ అధ్యక్షులు బొద్దుల జగన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జనగామ రవి, జిల్లా కార్యదర్శి సీపల్లి రవీందర్, జనగామ రవి, కృష్ణమాచారి తదితరులున్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ

మంథని -ప్రభాతవార్త



జాతీయ స్థాయి కరాటేపోటీల్లో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు ప్రతిభ కనభర్చి పతకాలు సాధించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణమండపంలో జాతీయస్థాయి కరాటే పోటీలు నిర్వహించగా మంథనికి చెందిన జపాన్ షిటోరయా కరాటే విద్యార్థులు కట, కుమతి విభాగంలో అత్యంత ప్రతిభ కనభర్చి బంగారు వెండి పతకాలు సాధించారు. బంగారు పతకాలు సాధించిన వారిలో తాటి క్రిష్, విరాట్, బండారి మణికంఠ, వెండి పతకాలు సాధించిన వారిలో అక్షయ కీర్తన్ ఎండి ఇక్ర ఉన్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను కాయ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి.నరేందర్, కోశాధికారి సాయికుమార్ , కాయ్ రిఫరి కమీషన్ చైర్మన్ పాపయ్య, శిక్షకులు కావేటి సమ్మయ్య విద్యార్థులను అభినందించారు.

# మంథని వార్త

## 'వార్త' కు స్పందన

# రేషన్ దుకాణాలను తనిఖీలు చేసిన రెవెన్యూ అధికారులు

మంథని - ప్రభాతవార్త



మంథని మండలంలోని రేషన్ దుకాణాల్లో సోమవారం రెవెన్యూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆదివారం 'వార్త ' దినపత్రిలో 'సరిహద్దులు దాటుతున్న సబ్సిడీ బియ్యం ' అంటూ వార్త కథనం ప్రచురితం కావటంతో స్పందించిన ఆర్డీవో హనుమనాయక్ మండలంలోని అన్ని రేషన్ దుకాణాల్లో బియ్యం స్టాకు రిజిష్టర్లతో పాటు నిల్వ ఉన్న బియ్యం వివరాలు సేకరిచారు. మంథని పట్టణంతో పాటు మండలంలోని పలురేషన్ దుకాణాల్లో ఆర్ఐ రాజిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాము మంథని పట్టణంతో పాటు మండలంలోని రేషన్‌దుకాణాల్లో రికార్డులను, నిల్వ ఉన్న బియ్యం స్టాక్‌ను తనిఖీ చేస్తున్నామని ఆర్ఐ రాజిరెడ్డి తెలిపారు. తమ నివేదికనను ఉన్నతాధికారులకు అందిస్తామని ఆయన తెలిపారు.

# మంథని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు రక్తపరీక్షలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సోమవారం అనిమీయా ముక్త్ తెలింగాణ కార్యక్రమంలో భాగంగా 110 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. వీరిలో 5గురు విద్యార్థులు రక్తహీనతతో ఉన్నారని వారికి ఆరోగ్య సూత్రాలు మెడిసిన్ అందించటం జరిగిందని మెడికల్ ఆఫీసర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలోల హెచ్ఎం శైలజ, ఫార్మసిస్టు రఘునాయక్ ఎఎన్ఎం సరోజనతో పాటు ఉపాధాయులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన బిజెపి నాయకులు

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన చందుపట్ల సునీల్‌రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో బిజెపి నాయకులు సన్మానించారు. రాష్ట్ర అద్యక్షునిగా నియమితులై తొలిసారి మంథని కి వచ్చిన సందర్భంగా ఆయనకు అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్ శాలువాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెన్సార్‌బోర్డు సభ్యుడు భోగోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, క్యాతం వెంకటరమణ, పోతరవేణ క్రాంతికుమార్, కోరవేన మల్లికార్జున్, లక్షణ్, శంకర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సంకష్టహార చతుర్థి పూజలందుకున్న మంథని మహాగణపతి

### అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

మంథని - ప్రభాతవార్త

సంకష్టహార చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మచెరువు కట్ట వీధిలో ఉన్న మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతినెల పౌర్ణమి తరువాత సంకష్టహార చతుర్థి వస్తుంది. ఈరోజు భక్తులు సంకష్టహార ఉపవాసాలు ఉండేవారు గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. సంకష్టహార చతుర్థి రోజున మంథని పట్టణం నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి అనేక మంది భక్తులు దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిస్తారు. ఉపావాస దీక్షలు చేసేవారు చంద్రోదయం అన ంతరం ఉపావాసదీక్షలు విడిచిపెడు తారు. ఈ సందర్భంగా దేవ ాలయం అర్చకులు పల్లి స ంజీవ్, పల్లి రాము దేవాల యాన్ని దాతల సహకా రంతో అం దంగా పూలతో అలకంరించారు.



# శాంతి భద్రత పరిరక్షణకు ప్రజల సహకారం అవసరం

### - పెద్దపల్లి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.కృష్ణ

పెద్దపల్లి, ప్రభాతవార్త.



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం అవసరమని పెద్దపల్లి నూతన సిఐ ఆర్.కృష్ణ అన్నారు. పెద్దపల్లి సిఐగా పని చేసిన బి.అనిల్ కుమార్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా, లక్సేటిపేటలో సిఐగా పని చేసిన ఆర్.కృష్ణను పెద్దపల్లి సిఐగా నియమిస్తూ ఐజిపి తరుణ్ జోషి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు సోమవారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టి, మాట్లాడారు. ప్రధానంగా యువత సన్మార్గంలో నడవాలని అన్నారు. యువత చెడు మార్గాలు పట్టి, చెడు వ్యసనాలకు బానిసలుగా మారి, ఈ క్రమంలో పలు నేరాల్లో నిందితులుగా మారుతున్నారని అన్నారు. యువతపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, తల్లిదండ్రులు కూడా వారి పిల్లలను ఓ కంట కనిపెడుతూ ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని, అసాంఘిక కార్యకలాపాలు, అనుమానిత వ్యక్తుల సంచారంపై పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే నేరుగా సంప్రదించాలని సూచించారు.

# టిఎన్జీవో అసోసియేట్ అధ్యక్షుడు నూగూరి సుధీర్‌కు శ్రద్ధాంజలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా టిఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు నూగూరి సుధీర్ గుండెపోటుతో ఈ నెల 26న మృతి చెందగా, టిఎన్జీవో సంఘం పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా ఐడిఓసి కాంప్లెక్స్ ముందు జిల్లా ఉద్యోగులందరూ సుధీర్ ఆత్మకు శాంతి కలగాలని నివాళి అర్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్లు శ్యాం ప్రసాద్ లాల్, జె.అరుణశ్రీ పాల్గొని సుధీర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీధర్, కార్యదర్శి ప్రవీణ్, జిల్లా గెజిటెడ్ సంఘం అధ్యక్షులు తూము రవీందర్, జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, కార్యదర్శి మేనేని సందీప్ రావు, కోశాధికారి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్లు కొమురయ్య, పల్లిసిటీ సెక్రటరీ మహేందర్ రెడ్డితోపాటు అయిరెడ్డి సందీప్ రెడ్డి, ప్రవీణ్, ఆకుల సురేష్, అంజి, పిస్క సత్యనారాయణ, అనిత, రేగళ్ల రమాకాంత్,



గంగారెడ్డి, విష్ణు, శ్రీకాంత్, పురుషోత్తం, రాజయ్య, సంపత్, రఫీ, శివ, రాజేందర్, రాజారత్నం, ప్రేమ్, స్వప్న, సంజీవ రాణి, అమృత్, అజయ్, సౌమ్య తదితరులున్నారు.

# గని ప్రమాదంలో మరణించిన సమ్మిరెడ్డికి నివాళులు అర్పించిన గుర్తింపు సంఘం

### సమ్మిరెడ్డి కుమారునికి ఫోర్మెన్ ట్రైయినీగా ఉద్యోగం ఇవ్వడానికి అంగీకారం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 ఏరియా జికెకె 2ఎ ఇంక్లయిన్‌లో మైనింగ్ సర్దార్‌గా పని చేస్తున్న సమ్మి రెడ్డి విధి నిర్వహణలో ఈ నెల 22న జరిగిన గని ప్రమాదానికి గురై వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి తుది శ్వాస విడిచారు. ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కావి ఎనేని ఆసుపత్రికి పంపి నప్పటికీ అక్కడ సరైన చి కిత్స చేయలేదని మళ్లీ యశోద ఆసుపత్రికి పంపటం జరిగింది. ఐనప్పటికీ తీవ్ర గాయాల పాలైన సమ్మిరెడ్డి ప్రాణాలు కోల్పోవటం అత్యంత విచారకరమని, అతని మరణం పట్ల సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తుందని గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సోమవారం ఉదయం సమ్మిరెడ్డి పార్థివ దేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తీసుకు రాగా, గుర్తింపు సంఘం నాయకులు, కార్యకర్తలు చేరుకొని, రావాల్సిన నష్టపరిహారం గురించి, వారసులకు తగిన ఉద్యోగం గురించి అధికారులతో చర్చలు జరిపామని ఆయన తెలిపారు. మైనింగ్‌స్టాఫ్ ఉద్యోగులతోపాటు ఇతర యూనియన్‌ల నాయకులు, ముఖ్యంగా ఎఐటియుసి నాయకులు, కార్యకర్తలు సమ్మిరెడ్డి కుటుంబానికి అండగా ధర్నా మూడు గంటల పాటు నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, సింగరేణి సిఅండ్ఎండి డైరెక్టర్ పా, జనరల్ మేనేజర్ పర్సనల్‌తో ఫోన్‌లో చర్చించి, సమ్మిరెడ్డి కుమారునికి (బిటెక్), ఫోర్మెన్ ట్రెయినీగా లేదా సర్వేస్ జనరల్ మజ్దూర్ ఉద్యోగం ఇచ్చేందుకు యాజమాన్యంతో మాట్లాడి అంగీకరింపజేశారు. గతంలో లేనటువంటి ఈ ప్రత్యేక అంగీకారాన్ని మైనింగ్ స్టాఫ్ సోదరులు హర్షిస్తూ అభినందించారు. రెండు సంవత్సరాల క్రితం శ్రీరాంపూర్ 3ఎ ఇంక్లయిన్‌లో నలుగురు కార్మికులు గని ప్రమాదంలో చనిపోయిన వారి వారసులకు బదిలీ వర్కర్స్‌గానే ఇచ్చారు. ఇప్పుడు గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ సూటబుల్ జాబ్ ఇప్పించలేకపోయారని, కానీ ఇప్పుడు స్పెషల్ కేసుగా పరిగణించి, ఫోర్మెన్ ట్రెయినీగా ఎఐటియుసి కృషి ఫలితంగా ఇవ్వటానికి యాజమాన్యం అంగీకరించింది. గుర్తింపు సంఘంగా ఇది ఎఐటియుసి విజయంగా భావిస్తూ, సిఅండ్ఎండికి, ఇతర అధికారులకు ఎఐటియుసి ధన్యవాదాలు తెలిపింది. కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు రంగు శ్రీనివాస్, సంకే అశోక్, ఎస్.వెంకట్ పాల్గొన్నారు. సమ్మిరెడ్డి పార్థివ దేహంపై పూలమాలలు వేసి, నాయకులు నివాళి అర్పించారు. అనంతరం పార్థివ దేహాన్ని అతని స్వగ్రామం వరంగల్ జిల్లాలోని దస్తగిరి పల్లెకు తీసుకెళ్లారు.



# సంకష్టహార చతుర్థి పూజలందుకున్న మంథని మహాగణపతి

మంథని - ప్రభాతవార్త

సంకష్టహార చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని పట్టణంలోని శ్రీ మహాగణపతి దేవాలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని తమ్మచెరువు కట్ట వీధిలో ఉన్న మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతినెల పౌర్ణమి తరువాత సంకష్టహార చతుర్థి వస్తుంది. ఈరోజు భక్తులు సంకష్టహార ఉపవాసాలు ఉండేవారు గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. సంకష్టహార చతుర్థి రోజున మంథని పట్టణం నుండే కాకుండా ఇతర ప్రాంతాలనుండి అనేక మంది భక్తులు దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిస్తారు. ఉపావాస దీక్షలు చేసేవారు చంద్రోదయం అనంతరం ఉపావాసదీక్షలు విడిచిపెడుతారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము దేవాలయాన్ని దాతల సహకారంతో అందంగా పూలతో అలకంరించారు.

# ప్రమాదంపై విచారణ జరిపించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా రామగుండం సింగరేణి ఏరియా గోదావరిఖని 2ఎ బొగ్గు గనిలో ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ సమ్మిరెడ్డి అనే సర్దార్ మృతి చెందాడు. సమ్మిరెడ్డి మృతదేహాన్ని సింగరేణి ఏరియా ఆసుపత్రికి సోమవారం తరలించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమ్మిరెడ్డి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సమ్మిరెడ్డి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రమాదం జరిగిందని, సమ్మిరెడ్డి కుటుంబాన్ని పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సింగరేణి యాజమాన్యంను కోరారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వారం రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరకు సమ్మిరెడ్డి శ్వాస విడటం చాలా బాధాకరమని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర గతంలో కంటే ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అన్ని విభాగాల సమన్వయంతో పని చేసి సమ్మక్క సారలమ్మ జాతర గతంలో కంటే ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని ఆయన సందర్శించారు. గద్దెల వద్ద కొబ్బరికాయ కొట్టిన అనంతరం విభాగాలు ఏఏ పనులు చేయాలో దిశా నిర్దేశం చేశారు. ముందుగా జాతర పరిసరాలలో ఓబీ మట్టితో నింపి ఎగుడు దిగుడు లేకుండా సింగరేణి సంస్థ సరి చేయాలని అన్నారు. ఆ తరువాత వాణిజ్య దుకాణాలు, పోలీస్ కంట్రోల్ రూమ్స్, వార్డ్ రూమ్స్, మెడికల్ రూమ్, మీడియా రూమ్, ఎంట్రీ ఎగ్జిట్ తదితర అన్నింటిని పొందు పరిచి, లే అవుట్ తయారు చేయాలని అన్నారు. లే అవుట్ ప్రకారం క్రమపద్ధతిలో స్టాల్స్ ఏర్పాటు చేయించాలనిఅన్నారు. రోడ్డు వైపునకు కొట్టుకుపోయిన బోటును క్రేన్ సహాయంతో నది వద్దకు చేర్చి ప్రారంభించానికి సిద్ధంగా ఉంచాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. జాతర స్థలం వైపు ఉన్న శ్మశాన వాటిక గోడను సింగరేణి సంస్థ ఎత్తు పెంచాలని, అప్పటి వరకు తాత్కాలికంగా తడకలు ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరి ఒడ్డు పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. మేడారం తరహాలో ఈ ప్రాంతంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టి సమ్మక్క జాతరకు వైభవం తీసుకు రావడంతోపాటు సుందర పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి సింగరేణి సంస్థ చొరవ తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగాకార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, మహంకాళి స్వామి, ముస్తాఫా, నగర కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్, ఎన్టీపీసీ అధికారి సూర్య నారాయణ, ఆర్ఎఫ్‌సి అధికారి వంశీకృష్ణ, సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద రావు, ట్రాన్స్‌కో ఎడిఇ శ్రీనివాస్, దేవాదాయ శాఖ అధికారులు సుజాత రెడ్డి, కాంతా రెడ్డి, జాతర కమిటీ చైర్మన్ పిన్నింటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా గోదావరిలో పడవను స్వయంగా ఎమ్మెల్యే నడపగా, అధికారులు, పాత్రికేయులు ఎక్కి కాసేపు నది విహారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

# టచ్ చేసే దమ్ముందా...



## రేవంత్ రెడ్డిని ఏమన్న ఊరుకోం

### నేత కార్మికులకు 365 రోజులు పని కల్పించేందుకు ప్రణాళికలు

### త్వరలో బతుకమ్మ చీరల ఆర్డర్‌కు ఉత్తర్వులు

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :

కాంగ్రెస్ నేతలను టచ్ చేసే దమ్ముందా...? మమ్మల్ని టచ్ చేస్తే వెయ్యి వోల్ట్స్‌తో మాడి మసయిపోతావని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌ను హెచ్చరించారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెటిఆర్ ఇష్టానుసారంగా పిచ్చిపిచ్చి ప్రేలాపానలు చేస్తున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారగానే తెలంగాణ ప్రజలతో పేగుబంధం తెగిపోయిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారును గుద్దడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఒక్క సీటు కూడ రాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విమర్శించే హక్కు కెటిఆర్‌కు లేదని రేవంత్ కష్టంలో నీవెంత అంటూ తండ్రి చాటు కొడుకుగా రాజకీయాల్లోకి వచ్చావని తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. ఉద్యమం పేరుతో ఎమ్మెల్యేగా గెలిచిన నీకు అహంకారం ఎందుకంటూ ప్రశ్నించారు. తాము మర్యాద ఇచ్చేకాడికి ఇస్తామని రేవంత్ రెడ్డిని, పార్టీ నేతలను ఏమన్న ఊరుకునే పరిస్థితి లేదని హెచ్చరించారు. కెసిఆర్ పరిపాలనలో 6.71 కోట్ల అప్పులు చేసి తెలంగాణను ఆర్థిక విద్వంసం చేశారని ఆరోపించారు. సిరిసిల్ల నేత కార్మికులకు బతుకమ్మ చీరలు, ఆర్‌విఎంల బకాయిలు 450 కోట్ల వరకు ఉన్నాయని వాటిని కూడ చెల్లించలేని అసమర్థుడు కెటిఆర్ అని నిప్పులు చెరిగారు. మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి సిరిసిల్ల మున్సిపాలిటీ బిల్లులు చెల్లించలేని దుస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. తెలంగాణ సమాజాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్ల రూపాయలు దండుకున్నారని ఆరోపించారు. 65 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించారని అయినప్పటికి ప్రభుత్వం కూలిపోతుందని కెటిఆర్ మాట్లాడడంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి ఎక్కడ ఆగదని తాము స్పష్టంగా చెప్పామని నేత కార్మికులకు కూడ 365 రోజులు పని కల్పించాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. త్వరలో నేతన్నల కోసం బతుకమ్మ చీరల ఆర్డర్ ఉత్తర్వులు వస్తున్నాయని దీనిపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో మాట్లాడడం జరిగిందన్నారు. బతుకమ్మ చీరలు, ఆర్‌విఎంల బకాయిలను చెల్లించేందుకు కృషి చేస్తున్నామని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చినట్లు ఆది శ్రీనివాస్ వివరించారు. దళితులు, బలహీనవర్గాల ఎమ్మెల్యేలపై కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు ఆయన దొరంహరానికి నిదర్శమన్నారు. అధికారం పోవడంతో కెటిఆర్ ప్రస్టేషన్‌లో ఇష్టమొచ్చినట్లు వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

**బ్లాక్ మెయిల్ చేసి ఎన్నికల్లో గెలిచావు....**

**బకాయిలు కూడ ఇప్పించలేని అసమర్థునివి**

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి**

ఎన్నికల్లో ప్రలోబాలకు గురి చేసి పద్మశాలీలకు బ్లాక్ మెయిల్ చేసి బిల్లులు ఇవ్వకుండ కెటిఆర్ గెలిచారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులపై అతివాగుడు వాగితే సహించబోమని హెచ్చరించారు. బిఆర్ఎస్ పరిపాలనలో కనీసం నేత కార్మికుల బతుకమ్మ బిల్లులు కూడ చెల్లించలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు. సిరిసిల్లలో బతుకమ్మ చీరలు, ఆర్‌విఎంల బకాయిలను చెల్లించేందుకు తాము కృషి చేస్తున్నట్లు కెకె తెలిపారు. 450 కోట్ల వరకు బకాయిలున్నాయని ఇది కెటిఆర్ చేసిన ఘనత అని ఆరోపించారు. సిరిసిల్లలో అన్నింటికి తానే చెప్పిన మున్సిపాలిటీలో బిల్లులు చెల్లించే పరిస్థితి లేదంటే కెటిఆర్ పరిపాలన ఎలా ఉందో తెలుస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ నాయకులపై పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఊరుకోమని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, మ్యాన ప్రసాద్, గడ్డం నర్సయ్య, సూర దేవరాజ్, ఆకునారి బాలరాజ్, సంగీతం శ్రీనివాస్, గోలి వెంకటరమణ, అడ్డగట్ల శంకర్, మడుపు శ్రీదేవి, కాముని వనిత, కల్లూరి చందన, వెలుముల స్వరూప, పూర్మాణి లింగారెడ్డి, టోని తదితరులు పాల్గొన్నారు.

---

## మీ అందరి ఆలోచనలు, ఆశయాలతో అసెంబ్లీలో అడుగు పెట్టా

### రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్



పాలకుర్తి, ప్రభాతవార్త.

ఈ ప్రాంతపు బిడ్డగా మీ అందరి ఆలోచనలు, ఆశయాలతో అసెంబ్లీలో అడుగు పెట్టానని, మీరు కంటున్న కలలన్నింటిని నిజం చేసేందుకు పోరాడుతానని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. పాలకుర్తి మండలం బసంతనగర్‌లో సోమవారం సాయంత్రం కేశోరాం గుర్తింపు కార్మిక సంఘం ఆయనను ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమానికి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా అందరి కష్ట నష్టాలు తెలుసునని అన్నారు. సింగరేణి కార్మికుల కష్ట నష్టాలు, కేశోరాం కార్మికుల ఇబ్బందులతోపాటు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కార్మిక సోదరుల ప్రతి ఇబ్బందులు జీర్ణించుకున్నానని, అందరికీ న్యాయం జరిగే విధంగా అసెంబ్లీలో పోరాడుతానని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు తీసుకు వచ్చి అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పోరాడుతానని అన్నారు. అసెంబ్లీలో అడుగు పెట్టినప్పుడు నాకు నేను ఒక కేశోరాం కార్మికునిగా, ఒక సింగరేణి కార్మికునిగా, ఒక రామగుండం జెన్‌కో బిడ్డగా, ఎఫ్‌సిఐ కార్మికునిగా ఊహించుకున్నానని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని అన్నారు. సుదీర్ఘకాలంగా ఇక్కడి కార్మికులు పడుతున్న ఇబ్బందులు తెలుసునని అన్నారు. సింగరేణి కార్మికుల తట్టా చెమ్మస్‌ను, కేశోరాం కార్మికుల పోరాటాన్ని, జెన్‌కో కార్మికుల శ్రమ చెమటను గుర్తు పెట్టుకుంటానని అన్నారు. కేశోరాం కార్మికులకు అన్ని విధాలుగాఉంటానని అన్నారు. 60 సంవత్సరాల వయో పరిమితి పెంచేందుకు త్వరలో బిర్లా యాజమాన్యంతో మాట్లాడుతానని అన్నారు. అల్ట్రాటెక్ యాజమాన్యం త్వరలోనే కేశోరాం కర్మాగారాన్ని టేకోవర్ చేస్తున్నందున ఎవరూ అధైర్య పడవద్దని అన్నారు. ఎక్కడైనా కానీ పరిశ్రమలు పది కాలాల పాటు ఉండాలని, కార్మికులకు అవి ఉపాధి నిలయాలని మక్కాన్‌సింగ్ అన్నారు. కేశోరాం యాజమాన్యంను బయపెట్టిస్తే ఉపయోగం లేదని, 2వేల మంది కార్మికులు నష్టపోతారని ఆయన అన్నారు. కేశోరాం కార్మికులకు తాను గ్రేడ్‌లు, ఇంక్రిమెంట్లు, ఫిఫ్త్ గ్రేడ్ అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంట్రాక్టు కార్మికులు కూడా కేశోరాంలో నష్టపోతున్నారని, అందరికీ మేలు జరిగే విధంగా పోరాడుతానని అన్నారు. ఎవరైనా లంచాలకు పాల్పడ్డా సహించేది లేదని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హెచ్చరించారు. త్వరలోనే ఎల్లంపల్లి నుంచి కూడా ఈ మండలానికి సాగునీరు అందే విధంగా తన పోరాటం ఉంటుందని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సభకు అధ్యక్షత వహించి, కేశోరాం యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మక్కాన్‌సింగ్ రామగుండం ఎమ్మెల్యేగా గెలవడంతో ఈ ప్రాంతానికి మంచి రోజులు వచ్చాయని, కేశోరాం కార్మికులకు మరింత మేలు జరుగుతుందని తాము ఆశిస్తున్నామని అన్నారు. గతంలో కేశోరాం సంఘానికి నాయకత్వం వహించిన మక్కాన్‌సింగ్‌కు కేశోరాం కార్మికుల కష్ట నష్టాలు తెలుసునని బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. కార్మికులందరికీ వయో పరిమితి పెంచేందుకు మక్కాన్‌సింగ్ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దాడి మహేష్, మాజీ సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసుదేవరావు, ఉరిమెట్ల రాజలింగం, దేవనందుల రాజమొగిలి, పొన్నం సత్తయ్య, నగునూరి రమేష్, కన్నం సంపత్, కార్మికులున్నారు.

---

## మానేరు, గోదావరి నదిని

# తోడేస్తున్న ఇసుకాసూరులు

### యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

### చోద్యం చూస్తున్న అధికారులు, రెచ్చిపోతున్న అక్రమార్కులు

మంథని - ప్రభాతవార్త



మంథని ప్రాంతంలోని మానేరు నది, గోదావరి నది నుండి ప్రతిరోజు వందలాది ట్రాక్టర్లతో ఇసుకాసూరులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తు జేబులు నింపుకుంటున్నను వారిపైన ఏలాంటి చర్యలు లేకుండా సంబంధిత అదికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మంథని మండలంలో గోదావరినది, మానేరు నదు ప్రవహిస్తుండగా కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా గతంలో గోదావరినదిలో నిండుగా నీరు నిలిచి ఉండటంతో ఇసుక తీయటం సాధ్యం కాలేదు, ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్లతో ప్రాజెక్టు గేట్లు పూర్తిగా ఎత్తివేయటంతో గోదావరినదిలో నీరు లేకపోవటంతో అక్రమదారులు తిరిగి గోదావరినదిపైన కన్నువేసి ఇసుకను దోచుకుంటున్నారు. మంథని మండలం గుంజపడుగు గ్రామ శివారులోని గోదావరినది నుండి అదేవిధంగా మంథని శివారులోని గోదావరి తీరం నుండి ఇసుకను అక్రమార్కులు తోడేస్తున్నారు. మరో పక్కమానేరు ఇసుకకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అక్రమ దారులు మానేరు ఇసుకను పగలు రాత్రి తేడా లేకుండా తోడేస్తున్నారు. మండలంలోని గోపాల్‌పూర్, చిన్న ఓదాల, అడవిసోమన్‌పల్లి, వెంకటాపూర్ గ్రామాలతో పాటు ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ శివారులోని మానేరు నదినుండి విచ్చల విడిగా ట్రాక్టర్లతో అక్రమ రవాణా చేస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నను రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు చూసిచూడనట్లుగా ఉండటంతో అక్రమార్కులు యధేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వార ఇసుకను అక్రమంగా తరలిస్తు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్లుఅతివేగంగా వెళ్లటంతో గ్రామాల్లో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇదిలా ఉండగా మానేరు, గోదావరినది నుండి అక్రమంగా ట్రాక్టర్ల ద్వార ఇసుకను తరించే వారు ఒక గ్రూపుగా ఏర్పడి అధికారులతో మాట్లాడుకుని ఇసుకను తరిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. కాగా ఇసుకను అక్రమంగా తరలించే వారు బాహటంగా తమను ఎవరు ఏమి చేయరని అందరిని చూసుకున్నామని చెప్పటం విశేషం. మానేరునది సమీపంలోని గ్రామాల్లో ఇసుకను అక్రమంగా నిల్వ ఉంచుకుని దానిని గ్రామాల్లోకి తరలిస్తున్నా అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా సాండ్ టాక్సీ కింద పెట్టిన ట్రాక్టర్ల వారికి తీవ్రంగా నష్టం ఏర్పడుతుందని వారు వాపోతున్నారు తాము ప్రభుత్వ నిబందనలకు అనుగుణంగా సాండ్ టాక్సీలో ట్రాక్టర్లు పెట్టుకుంటే అక్రమార్కులు చట్టవిరుద్దంగా నేరుగా మానేరు, గోదావరి నదినుండి ఇసుకలను తరలించటంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. ఈవిషయంలో గతంలో జిల్లా కలెక్టర్‌కు సాండ్‌టాక్సీ ట్రాక్టర్ల యజమానులు వినతిపత్రం ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికైన రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు స్పందించి మండలంలో అక్రమంగా ఇసుకను తరలించే ట్రాక్టర్లపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా సాండ్‌ట్యాక్సీ వారికి అండగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇదేవిధంగా అక్రమార్కులు ఇసుక దోపీడి చేస్తే సాండ్‌ట్యాక్సీ ద్వార ప్రభుత్వమునకు వచ్చే ఆదాయానికి గండిపడే అవకాశాలు ఉన్నాయి.



---

## పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి స్థల పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి ప్రజల చిరకాల వాంఛ అయిన బైపాస్ నిర్మాణానికి పెద్దపల్లి మండలం పెద్ద కల్వల గ్రామం నుంచి మొదలు కొని అప్పన్నపేట గ్రామం వరకు అవసరమైన స్థలాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అధికారులతో సోమవారం పరిశీలించారు. ఆయన వెంట హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి అధికారులు, ఆర్అండ్‌బి అధికారులు, రెవెన్యూ అధికారులున్నారు.



## నేడు గంభీరావుపేట మండలంలో మంత్రి పర్యటన

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలంలో మంగళవారం వివిధ అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొననున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ తెలిపారు. మండల పరిధిలోని కోళ్లమద్ది గ్రామంలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయం, మండల కేంద్రంలోని పంచాతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ భవన సముదాయాన్ని మంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు వివరించారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొండూరి గాంధీ పాల్గొననున్నట్లు వెల్లడించారు. మంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండలానికి చెందిన కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రిని స్వాగతించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సొంత గూటికి గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



బీఆర్ఎస్ పార్టీకి చెందిన గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు సొంత గూటయిన కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ఎన్నికయిన సర్పంచ్ కొద్ది రోజుల పాటు బీజేపీ పార్టీలో, ఆ తదుపరి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చురుకుగా పాల్గొన్న శ్రీధర్‌పంతులు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. మండలంలో పూర్తయిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి మంగళవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మండలానికి రానుండగా వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ఇట్టి విషయమై సర్పంచ్‌ను వివరణ కోరగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాట వాస్తవమేనని అన్నారు. సర్పంచ్‌తో పాటు మరికొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలుస్తుంది.

## రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి పలువురికి తీవ్ర గాయాలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో ఒక్కరు మృతి చెంది పలువురికి తీవ్ర గాయాలయిన సంఘటన సోమవారం రాత్రి గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పాతులోతు వినోద్ (30) యువకుడు ద్విచక్ర వాహనాంపై కామారెడ్డి నుండి సిరిసిల్ల వైపు వెళ్తుండి, ఎల్లారెడ్డిపేట నుండి గంభీరావుపేట మండల కేంద్రానికి వస్తున్న ఆటోను ఢీకోట్టాడు. రోడ్డుపై ఉన్న కొతులను తప్పించుకునే క్రమంలో ద్విచక్రవాహనం ఆటోను ఢీకోట్టినట్లు తెలుస్తుంది. తీవ్ర గాయాలయిన వినోద్‌ను ఆస్పత్రికి తీసుకేళ్లగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాతకు గురయ్యాడు. ఎల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ వెంకటేశంకు కాలు విరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న మరో ఇరువురి వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. మండల పరిధిలోని పెద్దమ్మ అటవి ప్రాంతంలోని ప్రదాన రహదారిపై ఇట్టి సంఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సీఐ శశిధర్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి పరిశీలించి, గాయపడిన వ్యక్తులను ఆస్పత్రికి తరలించారు. స్థానిక ఎస్సై రాంమోహన్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.



## సర్పంచ్‌లకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### జడ్పీటీసీకి సీటు కేటాయించాలని జీవో ఎక్కడలేదు

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




**మానకొండూర్, ప్రభాతవార్త :**

గ్రామ సర్పంచ్ పదవీకాలం ముగుస్తున్న పెండింగ్ బిల్లులను విడుతలవారీగా పార్టీలకు అతీతంగా బిల్లు మంజూరుకు కృషి చేస్తానని, సర్పంచ్‌లు నిరాశచెందవద్దని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దసాని సులోచన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మొదటిసారిగా రావడంతో ఎంపీపీ సులోచన మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశానికి ముందుగా ప్రోటోకాల్ ప్రకారం ఎంపీడీవో రాజేశ్వర్‌రావు ఎమ్మెల్యే సత్యనారయణ, ఎంపీపీ సులోచనను స్టేజీ పైకి పిలువగా జడ్పీటీసీ శేఖర్‌గౌడ్‌కు సేజీ పైన సీటు కేటాయించకపోవడంతో తనను అవమానపరుస్తున్నారని, ఎమ్మెల్యే కవ్వంపల్లి, ఎంపీపీ సులోచనతో కొంతసేపు వారితో గొడవకు దిగారు. సర్వజన సమావేశంలో జడ్పీటీసీకి స్టేజీపై సీటు కేటాయించాలన్న జీవో లేదని ఎంపీడీవో ద్వారా ప్రభుత్వ జీవోను చదివి వినిపించి మీకు కేటాయించిన సీట్లను కూర్చోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి జడ్పీటీసీకు సూటిగా సూచించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచి 50రోజులు గడుస్తున్న ఇప్పటివరకు మండలంలోని కొంతమంతి అధికారులు ఎమ్మెల్యేను కలవలేనంత బీజీ ఏంటని మండిపడ్డారు. గత ప్రభుత్వ పాలన లాగానే మండల అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే తక్షణమే చర్యలు తప్పవని హెచ్చరించారు. పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండల సర్పంచ్‌లకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఘనంగా సన్మానం చేశారు. అలాగే ఎమ్మెల్యే కవ్వంపల్లికి ప్రజాప్రతినిధులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజెన్లకు సర్కారు భరోసా

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

సీనియర్ సిటిజెన్లకు సర్కార్ అన్ని విధాలుగా భరోసా కల్పిస్తుందని వారికి తాను అండగా ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు.సోమవారం జగిత్యాల ఇందిరాభవన్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా,డివిజన్,మండల పట్టణాల ప్రతినిధులు ఎమ్మెల్సీని కలిసి తమ సమస్యలను వివరించారు.అనంతరం అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను,అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేక పిలుపు పుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కనిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో పిల్లలు పోషించడం వారి కనీస బాధ్యతగా మెలగాలని సూచించారు.వయోవృద్ధుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ ముద్రించిన 2024 డైరీలను,అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం ప్రత్యేక పిలుపు పుస్తకాలను పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కనిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంతో పిల్లలు పోషించడం వారి కనీస బాధ్యతగా మెలగాలని సూచించారు.పిల్లల నిరాదరణకు గురవుతున్న సీనియర్ సిటిజెన్స్ తల్లిదండ్రులు ఆర్డీవో కార్యాలయం ఆవరణంలో ప్రభుత్వం కేటాయించిన గదిలో ఉన్న సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో కలిసి తమ సమస్యలు చెబితే తామే ధరఖాస్తు రాసి ట్రిబ్యునల్ చైర్మన్లు అయిన ఆర్డీవోలకు సమర్పించి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.తమ సీనియర్ సిటిజెన్లకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి,జి.విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్‌రావు,ప్రసాద్‌మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ,సంయుక్త కార్యదర్శి ఎ.గంగారాం,పట్టణ కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,మైనార్టీ వింగ్ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్,కార్యదర్శి ఎండి ఎక్బాల్ యాకూబ్ హుస్సేన్,పుత్రయ్య,కొండాపూర్,కార్యవర్గ ప్రతినిధులు,దేవేంధర్‌రావు,కండ్లే గంగాధర్,గంగారెడ్డి,రాజగోపాల చారి,తదితరులు పాల్గొన్నారు.



## విద్యరంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్




**మానకొండూర్, ప్రభాతవార్త :**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసాయని, సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ పిలుపునిచ్చారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ ఆధ్వర్యంలో నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, రిజెక్ట్ బీజేపీ, రిజెక్ట్ ఎన్ఈపీ, సేవ్ ఇండియా, సేవ్ ఎడ్యూకేషన్ డిమాండ్లతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యను దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని, దానిలో భాగంగానే కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం 2020తీసుకువచ్చారని విమర్శించారు. విద్యా, కార్పొరేటికరణ, కాషాయికరణ చేయాలని కేంద్రం కుట్ర పన్నుతోందన్నారు. దేశంలో జాతీయ విద్యవిధానం వల్ల దాదాపు 90శాతం విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని, విద్యా వ్యాపారికరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం దూరం చేస్తూ రాష్ట్రాల హక్కులను కాలరాసే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యావిధానం దేశంలోనే సుసంపన్నమైన, వైవిధ్యభరితమైన బిన్నత్వంలో ఏకత్వానికి బదులు విద్యాకాషాయికరణ హిందుత్వ ఆధారిత రాజ్యాన్ని, సమాజాన్ని స్థాపించడానికి బాటలు వేస్తుందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ అండగా పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము, యాదవ్, నాయకులు కసిరెడ్డి సందీప్‌రెడ్డి, రాహులు, సచిన్, వినయ్, జానీ పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

### పోరండ్ల ఎస్సీ కాలనీలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పర్యటన

### కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేస్తాం

### పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీ యువకులు గ్రామసర్పంచ్ పోగళ్ల సంధ్యాశ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం భవన నిర్మాణానికి గతంలో రూ.3 లక్షలు మంజూరు చేశామని,సంఘ భవనం పూర్తిచేసేందుకు అదనంగా మరో రూ.5 లక్షలు మంజూరుచేసి,నిర్మాణం పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.నీటి సమస్య పరిష్కరించి,ఇంటింటికి తాగునీరు అందిస్తామని భరోసానిచ్చారు.తకళ్లబండ ఎస్సీ కమ్యూనిటీ భవనానికి ప్రహరీ నిర్మాణానికి,మురికి కాలువ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి,భూమి పూజ చేశారు.అనంతరం స్థానికులు,యువకులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి,శాలువాతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నీళ్లు,నిధులు నియామకాల్లో తెలంగాణ ప్రాంతానికి అన్యాయం గురైతుందని,స్వరాష్ట్రంలో న్యాయం సాధ్యమని,రాజకీయాలకు అతీతంగా ఉద్యమించి,రాష్ట్రాన్ని సాధించుకున్నాం.తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాజకీయంగా నష్టపోతామని తెలిసినప్పటికీ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశామన్నారు.ఉద్యమ నాయకుడిగా పదేళ్లు బిఆర్ఎస్ పార్టీకి అధికారం అప్పగిస్తే,ఉద్యోగాల నియామకాలు చేపట్టలేదని,ఉద్యమ ఆకాంక్షలు విస్మరించ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దుయ్యబట్టారు.టిఆర్ఎస్ పాలనలో పేపర్ల లీకేజితో నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై నమ్మకం పోయిందన్నారు.అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధర 80 డాలర్లు ఉంటే ప్రస్తుతం పెట్రోల్ రూ.110,డీజిల్ రూ.100కు పెరిగాయని అన్నారు.బిజెపికి ఎందుకు ఓటేయాలి నిత్యావసర వస్తువులు ధరలు పెంచినందుకు ఓటేసుడా అని ప్రశ్నించారు.జగిత్యాలలో రామాలయం భూములు కాపాడిన అని గుర్తు చేశారు.ఇల్లులేని నిరుపేదలకు అర్హత ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణం చేపడుతామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి భరోసానిచ్చారు.

